



# మన దునియా

మన అక్షరం - మన ప్రపంచం

RNI Number
TELTEL/2023/85680








సంపుటి : 3 | సంచిక : 336 | ఆగస్టు 4 మంగళవారం 2026 | పేజీలు : 8 | వెల రూ. 4.00/-


# ప్రతిపక్ష నిరసనలతో ఉభయ సభలు స్తంభించాయి!



- నీట్ లీక్, అయోధ్య రామాలయ విరాళాల చోరీపై ఆందోళనలు
- పార్లమెంట్ ప్రాంగణంలో విపక్ష ఎంపీల నిరసన
- చర్చ లేకుండానే రెండు బిల్లులకు ఆమోదం



## ప్రజా సమస్యలపై చర్చకు అవకాశం కల్పించాలి!

నీట్ పేపర్ లీకేజీ, అయోధ్య రామాలయ విరాళాల చోరీ ఘటనలకు వ్యతిరేకంగా ప్రతిపక్షాల ఆందోళనతో పార్లమెంట్ స్తంభించింది. జంతర్ మంతర్ వద్ద విద్యార్థులపై జరిగిన అణచివేతకు హోం మంత్రి సరైన వివరణ ఇచ్చే వరకు పార్లమెంటులో తమ ఆందోళనను కొనసాగి స్తామని ప్రతిపక్షం పేర్కొంది. ఈ డిమాండ్ తో లోక్‌సభ, రాజ్యసభలలో ప్రతిపక్షాలు ఏకతాటిపైకి వచ్చి ఆందోళన చేయడంతో సభా కార్యకలాపాలకు పలుమార్లు అంతరాయం ఏర్పడింది. జంతర్ మంతర్ వద్ద పోలీసుల అరాచకాలకు, అయోధ్యలోని రామ మందిర దోపిడీకి వ్యతిరేకంగా ప్రతిపక్షాలు పార్లమెంటు వెలుపలా నిరసన తెలిపాయి. 'అమిత్ షా పార్లమెంటుకు ఎందుకు రావడం లేదు?' అంటూ రాసి ఉన్న పెద్ద బ్యానర్‌ను ప్రదర్శించడంతో పాటు ప్లకార్డులతో

(మిగతా 2వ పేజీలో..)

## "ఎవరి సాయం లేకుండా ఎన్నికల అఫిడవిట్ నింపగలవా?"..

- సీఎం రేవంత్‌పై కేటీఆర్ ఘాటు విమర్శలు
- నిరుద్యోగుల అంశంలోకాంగ్రెస్‌పై కేటీఆర్ విమర్శలు
- యూత్ డిక్లరేషన్ హామీలు అమలు కావడం లేదని ఆరోపణ
- పోలీసు నియామకాలపై ప్రభుత్వాన్ని నిలదీత
- రేవంత్ వ్యాఖ్యలపై తీవ్ర అభ్యంతరం
- రాహుల్ గాంధీ స్పందించాలని డిమాండ్
- రెండు లక్షల ఉద్యోగాల భర్తీపై ప్రశ్నలు

తెలంగాణలో నిరుద్యోగుల పరిస్థితిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. రెండు లక్షల ఉద్యోగాల భర్తీపై సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

(మిగతా 2వ పేజీలో..)





## "మిస్టర్ డ్రామారావు" అంటూ కేటీఆర్ పై మంత్రి పొంగులేటి ఫైర్

- పెద్ది సుదర్శన్ రెడ్డి మరణంతో బీఆర్ఎస్ రాజకీయం చేస్తోందని ఆరోపణ
- పదేళ్లలో మంత్రి పదవి ఇవ్వకుండా అవమానించారని విమర్శ
- అధికార లాంఛనాలతో గౌరవించింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని వెల్లడి



వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ప్రజలు గుణపాఠం చెబుతారని

(మిగతా 2వ పేజీలో..)

## వర్షాకాల సమావేశాల్లో వాయిదా పడిన డీలిమిటేషన్,వన్ నేషన్ - వన్ ఎలక్షన్ బిల్లులు

- ప్రత్యేక సమావేశాలపై కసరత్తు!
- దేశ రాజకీయాన్ని మార్చేయాలనుకున్న కేంద్రం వ్యూహానికి బ్రేక్ : జెన్-జీ నిరసనలతో వెనక్కి తగ్గిన మోదీ ప్రభుత్వం!

**మన దునియా,న్యూఢిల్లీ:ఆగస్టు 03**

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలను వేదికగా చేసుకుని దేశ రాజకీయాన్ని శాశ్వతంగా మార్చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం రూపొందించిన వ్యూహాత్మక ప్రణాళిక అనూహ్యంగా గందరగోళంలో పడింది. డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ అమల్లో కీలకమైన నిబంధనలు, అలాగే 'వన్ నేషన్ -- వన్ ఎలక్షన్' వంటి కీలక బిల్లులను ఈ సమావేశాల్లోనే ఆమోదింపజేసుకోవాలని కేంద్రం భావించింది. దీనికోసం అవసరమైన



(మిగతా 2వ పేజీలో..)

## బీజేపీకి ఎదురుగాలి

- మధ్యప్రదేశ్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు
- గుజరాత్‌లో కమలంకు తగ్గిన మెజార్టీ
- కాషాయ కంచుకోటలో ప్రశాంత్ కిషోర్ ఘన విజయం

జెన్ జీ ఉద్యమంతో బీజేపీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఎన్నికల సంఘం సోమవారం ప్రకటించిన ఉప ఎన్నికల ఫలితాల్లో బీజేపీ జాతీయ అధ్యక్షుడి స్థానాన్ని ఆ పార్టీ కోల్పోయింది. మధ్యప్రదేశ్‌లోని దాతియా నియోజకవర్గం లో కాంగ్రెస్ గెలుపొందగా, గుజరాత్‌లోని మంజల్‌పుర్ నియోజకవర్గాన్ని బీజేపీ నిలబెట్టుకుంది. ఇక బీజేపీకి కంచుకోట అయిన బంకిపూర్ నియోజకవర్గంలో ఎన్నికల వ్యూహకర్త, జన్ సురాజ్ పార్టీ (జేఎస్పీ) వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిషోర్ ఘన విజయం సాధించారు. బీజేపీ అభ్యర్థి నీరజ్ కుమార్ సిన్హాపై ప్రశాంత్ కిషోర్ 18,953 ఓట్ల తేడాతో గెలుపొందారు. తొలి రౌండ్ నుంచే బీజేపీపై ఆధిక్యత



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

# "మిస్టర్ డ్రామారావు" అంటూ కేటీఆర్ పై మంత్రి పొంగులేటి ఫైర్

వ్యాఖ్య



తెలంగాణ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత పొంగులేటి శ్రీనివాసరెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. దివంగత ఉద్యమ నేత పెద్ది సుదర్శన్ రెడ్డి మరణాన్ని కేటీఆర్ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారని ఆరోపిస్తూ సోమవారం 'ఎక్స్' వేదికగా ఘాటు విమర్శలు చేశారు. పెద్ది సుదర్శన్ రెడ్డి జీవించి ఉన్నప్పుడు ఆయన్ని విస్మరించి, ఇప్పుడు ఆయన మరణంపై రాజకీయం చేస్తున్న 'మిస్టర్ డ్రామారావు' కేటీఆర్ అంటూ పొంగులేటి మండిపడ్డారు.పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం, ఉద్యమకారుడైన పెద్ది సుదర్శన్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వకుండా అవమానించిందని పొంగులేటి ఆరోపించారు. ఎమ్మెల్యేగా ఓటమి పాలైన తర్వాత ఆయనకు కనీసం రాజ్యసభ లేదా ఎమ్మెల్సీ పదవి అయినా ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. సంతోష్ రావు, దామోదర్ రావు వంటి వారికి పదవులు కట్టబెట్టిన బీఆర్ఎస్ నాయకత్వం, పెద్ది సుదర్శన్ రెడ్డిని ఎందుకు విస్మరించిందని ఆయన ప్రశ్నించారు.తమ కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ది సుదర్శన్ రెడ్డిని వైద్య చికిత్స కోసం వరంగల్ నుంచి హైదరాబాద్‌కు తరలించేందుకు గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేసిందని, ఆయన అంత్యక్రియలను అధికారిక పోలీసు లాంఛనాలతో నిర్వహించి గౌరవించిందని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గుర్తుచేశారు. ఉద్యమకారులను కేవలం ఓట్ల కోసం వాడుకుని, అధికారం, కీలక పదవులన్నీ కల్వకుంట్ల కుటుంబమే అనుభవించడం బీఆర్ఎస్‌కు అలవాటుగా మారిందని ఆయన ఆరోపించారు. మరణాలను సైతం రాజకీయ లబ్ధి కోసం వాడుకుంటున్న బీఆర్ఎస్ పార్టీకి రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజలు మరోసారి గుణపాఠం చెప్పడం ఖాయమని పొంగులేటి ధ్వజమెత్తారు.

# ప్రతిపక్ష నిరసనలతో ఉభయ సభలు స్తంభించాయి

(మొదటి పేజీ తరువాయి)

ఆందోళన చేపట్టాయి. వర్షాకాల సమావేశాలు మూడో వారంలోకి ప్రవేశించినప్పటికీ ఉభయ సభలలో ప్రతిపక్షాలు కొనసాగిస్తున్న ఆందోళన కేంద్ర ప్రభుత్వానికి పెద్ద ఎదురుదెబ్బగా పరిణమించాయి. ఈ భారీ నిరసనల మధ్యే ప్రధాన న్యాయమూర్తితో సహా సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్యను 34 నుంచి 38కి పెంచే చట్ట సవరణ లోక్‌సభలో ఎలాంటి చర్చ లేకుండానే మూజువాణి ఓటుతో ఆమోదం పొందింది. అదే విధంగా ప్రతిపక్షాల నిరసనల మధ్యే రాజ్యసభలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి (సవరణ) బిల్లు మూజువాణి ఓటుతో ఆమోదం పొందింది. సంయుక్త పార్లమెంటరీ కమిటీ సహకార (సవరణ) చట్టానికి మద్దతుగా తన నివేదికను సమర్పించింది. స్వల్ప మార్పులతో ఈ బిల్లును చట్టంగా మార్చాలని జేపీసీ సిఫారసు చేసింది. లోక్‌సభలో, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 'బ్యాంకర్స్ బుక్స్ ఎవిడెన్స్ యాక్ట్ స్తంభించిన పార్లమెంట్ సవరణ బిల్లు, కేంద్ర సహాయ మంత్రి రావు ఇంద్రజిత్ సింగ్.. ఇండియన్ స్టాటిస్టికల్ ఇనిస్టిట్యూట్ బిల్లును ప్రవేశపెట్టారు. ఇది బ్యాంకు రికార్డులను కోర్టులో విశ్వసనీయ సాక్ష్యంగా స్వీకరించడానికి అనుమతిస్తుంది. 1891 నాటి చట్టం స్థానంలో వచ్చిన ఈ కొత్త చట్టంలో, డిజిటల్, ఎలక్ట్రానిక్, వర్చువల్ రికార్డులను బ్యాంకు రికార్డులుగా చేర్చడానికి నిబంధనలు ఉన్నాయి.ఇదిలా ఉండగా లోక్‌సభ స్పీకర్, రాజ్యసభ చైర్మెన్ ఉభయ సభలలో ప్రతిపక్షాల నిరసనలను అణచివేసేందుకు పలుమార్లు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. జంతర్ మంతర్ వద్ద పోలీసుల చర్య, అయోధ్యలో దారుణాలపై వివరంగా చర్చించకుండా నిరసనల నుంచి వెనక్కి తగ్గబోమని ప్రతిపక్షాలు స్పష్టం చేశాయి. నిరసనలు తీవ్రతరం కావడంతో ఉభయ సభలను నేటికి వాయిదా వేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా భవిష్యత్ నిరసనల కోసం ప్రణాళికలు రూపొందించడానికి ఇండియా బ్లాక్ ఎంపీలు సమావేశమయ్యారు.

పార్లమెంట్ లో ఆందోళన

అయోధ్యలోని రామమందిర విరాళాల చోరీపై ప్రతిపక్ష ఎంపీలు సోమవారం కూడా ఆందోళన కొనసాగించారు. రామ మందిరం విరాళాల చోరీతో పాటు విద్యార్థి నిరసనకారుల పట్ల పోలీసుల బలప్రయోగంపై పార్లమెంట్ ప్రాంగణంలోని మకర ద్వారం ఎదుట నిరసన చేపట్టారు. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా, సీపీఐ(ఎం) ఎంపీ జాన్ బ్రిట్టాస్, శివదాసన్, ఎస్పీకి చెందిన డింపుల్ యాదవ్, ధర్మేంద్ర యాదవ్, టీఎంసీకి చెందిన మహువా మొయిత్రా, జెఎంఎంకు చెందిన మహువా మాఝీ, ఆర్ఎస్పీకి చెందిన ఎన్‌కె ప్రేమ్‌చంద్రన్ తదితర ఎంపీలు ఈ నిరసనలో పాల్గొన్నారు. రామమందిరంలో విరాళాల చోరీకి ప్రతీకగా విరాళాల పెట్టెలను పార్లమెంట్ ఆవరణలో ఉంచారు. ప్రతిపక్ష ఎంపీలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ వాటి చుట్టూ బారులు తీరారు. కొందరు ఎంపీలు విరాళాల పెట్టెలో నగదు కూడా వేశారు. అనంతరం విరాళాల ఆదాయం లెక్కింపు సందర్భంగా చోరీ చేయడాన్ని ప్రదర్శించారు.

# వర్షాకాల సమావేశాల్లో వాయిదా పడిన డీలిమిటేషన్,వన్ నేషన్ - వన్ ఎలక్షన్ బిల్లులు

(మొదటి పేజీ తరువాయి)

రాజకీయ మద్దతును సమకూర్చుకోవడంతో పాటు సంఖ్యాబలాన్ని సరిచూసుకుని రంగం సిద్ధం చేసుకుంది. అయితే, పార్లమెంట్ సమావేశాల ఆరంభంలోనే అనూహ్యంగా తలెత్తిన జెన్‌జీ ఆందోళనలు, విపక్షాల నిరసనలు కేంద్ర ప్రభుత్వ ముందస్తు లెక్కలను తలకిందులు చేశాయి.

**జెన్‌జీ విద్యార్థుల ఆందోళనతో మారిపోయిన రాజకీయం**

సమావేశాల ప్రారంభ రోజే పార్లమెంట్ వెలుపల విద్యార్థులు నిర్వహించిన నిరసనలపై పోలీసులు తీవ్రస్థాయిలో లాఠీఛార్జ్ చేయడంతో పరిస్థితి ఒక్కసారిగా ఉద్రిక్తంగా మారింది. పేపర్ లీకేజీలు, పరీక్షల నిర్వహణలో లోపాలపై ఆగ్రహంతో ఉన్న యువత వీధుల్లోకి రావడం, వారికి విపక్షాలు తోడవడంతో ఉభయ సభలు తీవ్ర గందరగోళంలో మునిగిపోయాయి.యువతలో పెరిగిన ఆగ్రహాన్ని చల్లార్చేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే యాంటీ-లీకేజ్ బిల్లును తీసుకొచ్చి సభలో ఆమోదించినప్పటికీ.. క్షేత్రస్థాయిలో విద్యార్థుల ఆందోళనలు, జెన్-జీ తీవ్ర నిరసనల వేడి కొనసాగుతోంది.

**రాజ్యాంగ సవరణలకు సరైన సమయం కాదు!**

ప్రస్తుతం తీవ్రమైన రాజ్యాంగ సవరణలతో కూడిన బిల్లులను ప్రవేశపెట్టడం వ్యూహాత్మక పొరపాటు అవుతుందనే ముగింపునకు కేంద్ర పాలకుల వ్యూహకర్తలు వచ్చారు. ఇప్పటికే విద్యార్థి లోకం, యువత నుంచి ఎదురువుతున్న సెగను తట్టుకుంటున్న సమయంలో.. దక్షిణాది రాష్ట్రాలు, విపక్షాల నుంచి తీవ్ర వ్యతిరేకత ఉండే డీలిమిటేషన్, వన్ నేషన్ -- వన్ ఎలక్షన్ వంటి వివాదాస్పద బిల్లులను రగిలిస్తే అది దేశవ్యాప్తంగా మరింత పెద్ద ఎత్తున ప్రజాందోళనలకు దారితీసే ముప్పు ఉందని భావిస్తున్నారు.

**రిస్క్ ఎందుకని వెనక్కి తగ్గుతున్న ప్రధాని మోదీ**

దేశంలో ఇప్పటికే యువతలో అసంతృప్తి వాతావరణం నెలకొని ఉండటంతో,రాజకీయంగా రిస్క్ తీసుకోవడం సరికాదని కేంద్రం అడుగు వెనక్కి వేసినట్లు సమాచారం. ఒకవైపు జెన్-జీ ఆగ్రహం, మరోవైపు విపక్షాలు పార్లమెంట్‌లో అనుసరిస్తున్న కఠిన వైఖరి కారణంగా.. ఈ సమావేశాల్లోనే ప్రతిష్టాత్మక బిల్లులను నెగ్గించుకోవాలనే ఆలోచనను తాత్కాలికంగా పక్కనబెట్టారు.ప్రస్తుతం ఉన్న ఉద్రిక్తతలను చల్లార్చి, సాధారణ పరిస్థితులు నెలకొనేలా చూడడమే ప్రభుత్వ ప్రాధాన్యతగా మారింది. వర్షాకాల సమావేశాలు ముగిసిన అనంతరం, దేశంలో పరిస్థితులు పూర్తిగా సద్దుమణిగిన తర్వాత ఒక ప్రత్యేక పార్లమెంట్ సమావేశాన్ని ఏర్పాటు చేయాలనే ఆలోచనలో కేంద్రం ఉంది. ఆ ప్రత్యేక సమావేశాల ద్వారానే డీలిమిటేషన్, వన్ నేషన్ -- వన్ ఎలక్షన్ బిల్లులపై సమగ్ర చర్చ జరిపి, ఆమోదముద్ర వేయించుకోవాలని భావిస్తున్నారు.

# "ఎవరి సాయం లేకుండా ఎన్నికల అఫిడవిట్ నింపగలవా?"..

(మొదటి పేజీ తరువాయి)

స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. 'యూత్ డిక్లరేషన్' పేరిట కాంగ్రెస్ నిరుద్యోగులకు ఎన్నో హామీలు ఇచ్చిందని అన్నారు. అసెంబ్లీ సాక్షిగా జాబ్ క్యాలెండర్ విడుదల చేసి రెండేళ్లు కావస్తున్నా ఉద్యోగాల భర్తీ చేపట్టలేదని విమర్శించారు. ఉద్యోగాలు రాక తీవ్ర మనస్తాపానికి గురైన ఓ యువకుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడటం బాధాకరమని అన్నారు.రాష్ట్రంలో సుమారు 20 వేల పోలీసు ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. అయితే ప్రభుత్వం కేవలం 7 వేల పోస్టులకే నోటిఫికేషన్ విడుదల చేసిందని ఆరోపించారు. రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. కనీసం 10 వేల పోస్టులు కూడా భర్తీ చేయలేదని విమర్శించారు. నోటిఫికేషన్లు ఇవ్వాలని నిరుద్యోగులు అడిగితే సీఎం రేవంత్ రెడ్డి "ఎండ్రిన్ తాగి చావండి" అన్నట్లుగా మాట్లాడటం బాధ్యతారాహిత్యమని మండిపడ్డారు. ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లను 'క్రిమినల్ వేస్ట్' అని సీఎం రేవంత్ సంబోధించడం బాధాకరమని కేటీఆర్ పేర్కొన్నారు. దేశంలో అత్యధిక క్రిమినల్ కేసులు ఉన్న వ్యక్తి రేవంత్ రెడ్డేనని ఆరోపిస్తూ "అసలైన క్రిమినల్ వేస్ట్ ఆయనే" అని వ్యాఖ్యానించారు. ఢిల్లీలో రాజ్యాంగ ప్రతితో తిరిగే రాహుల్ గాంధీకి తెలంగాణ నిరుద్యోగుల సమస్యలు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. యూత్ డిక్లరేషన్‌లో ఇచ్చిన 24 హామీల్లో ఒక్కటీ అమలు కాలేదని ఆరోపించారు.సీఎం రేవంత్ రెడ్డి విద్యార్హతపైనా కేటీఆర్ ప్రశ్నలు లేవనెత్తారు. ఆయన అసలు ఏం చదివారో కూడా అనుమానమేనని అన్నారు. ఎవరి సాయం లేకుండా ఎన్నికల అఫిడవిట్‌ను నింపగలరా? కనీసం ఒక్క ఉద్యోగ ఇంటర్వ్యూకైనా హాజరయ్యారా? అని ప్రశ్నించారు. విద్యార్థుల కష్టాలు రేవంత్‌కు ఏమాత్రం తెలియవని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కరోనా, కేంద్ర నిధుల కొరత ఉన్నా రెండు లక్షలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేశామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల ఉద్యోగాలను ఎప్పుడు భర్తీ చేస్తుందో సీఎం రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# బీజేపీకి ఎదురుగాలి

కనబరుస్తూ వచ్చిన కిషోర్‌కు మొత్తంగా 63,203 ఓట్లు రాగా, సిన్హాకు 44,250 ఓట్లు లభించాయి. ఆర్జేడీ అభ్యర్థి రేఖా కుమారి 14,085 ఓట్లతో మూడో స్థానంలో నిలిచారు. ఈ వార్త తెలియగానే జన్ సురాజ్ పార్టీ ప్రధాన కార్యాలయంలో, ఓట్ల లెక్కింపు కేంద్రం వెలుపల సంబురాలు మిన్నంటాయి. పార్టీ అభిమానులు, మద్దతుదారులు డ్యాన్స్‌లు చేస్తూ, మిఠాయిలు పంచుతూ కనిపించారు. మాజీ ఎన్నికల వ్యూహకర్త అయిన కిషోర్ కొన్నేండ్ల క్రితమే పార్టీని స్థాపించారు. మొదటిసారిగా ఈ ఎన్నికల్లో పోటీ చేశారు. 1995 నుంచి ఈ సీటులో బీజేపీ ఎన్నడూ ఓడిపోలేదు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ ఏప్రిల్‌లో జరిగిన ఎన్నికల్లో రాజ్యసభకు ఎన్నిక కావడంతో బంకిపూర్ సీటుకు ఉప ఎన్నికలు జరిగాయి. జులై 30న ఉప ఎన్నికల్లో 34.30శాతం ఓట్లు పోలయ్యాయి. మొత్తంగా 26 మంది అభ్యర్థులు బరిలోకి దిగారు. ఈ అసెంబ్లీ సీటు నుంచి నబిన్ వరుసగా ఐదు సార్లు విజయం సాధించారు. అంతకుముందు ఆయన తండ్రి ప్రాతినిధ్యం వహించారు.

**బీజేపీ నాయకత్వాన్ని బీహార్ ప్రజలు తిరస్కరించారు : ప్రశాంత్ కిషోర్**

బీహార్ ప్రజలు బీజేపీ నాయకత్వాన్ని తిరస్కరించారని ప్రశాంత్ కిషోర్ అన్నారు. గెలుపు అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నిక కేవలం ఒక ఎమ్మెల్యేను ఎన్నుకునేందుకు మాత్రమే జరిగినది కాదన్నారు. బీహార్ నాయకత్వంపై ప్రజలు ఇచ్చిన స్పష్టమైన సందేశమని, బీహార్ ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి నాయకత్వాన్ని రాష్ట్ర ప్రజలు తిరస్కరించారని తెలిపారు. నేరపూరిత ధోరణులు, వివాదాస్పద ప్రవర్తన ఉన్న వ్యక్తికి బీజేపీ నాయకత్వాన్ని అప్పగించిందని, ఇలాంటి నాయకత్వాన్ని బీహార్ ప్రజలు అంగీకరించరని చెప్పారు. ప్రజలిచ్చిన తీర్పును బీజేపీ గౌరవంగా స్వీకరిస్తుందని ఆ పార్టీ బీహార్ రాష్ట్ర అధ్యక్షుడు సంజయ్ సరగోయ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజాస్వామ్య ప్రక్రియలో ప్రజా తీర్పు అన్నింటికంటే అతీతమైనదని ఆయన వ్యాఖ్యానించారు. ప్రతిపక్ష పార్టీల్లా రాజ్యాంగ వ్యవస్థలను లేదా ఈవీఎంలను, ఎన్నికల కమిషన్‌ను తాము విమర్శించబోమని అన్నారు.

**మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్, గుజరాత్‌లో బీజేపీ అభ్యర్థుల గెలుపు**

మధ్యప్రదేశ్‌లోని దాతియా నియోజకవర్గం ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఘన్‌శ్యామ్ సింగ్ విజయం సాధించారు. బీజేపీ అభ్యర్థి ఆశుతోష్ తివారిపై 6,016 ఓట్ల తేడాతో ఘన్‌శ్యామ్ గెలుపొందారు. ఆయనకు 66,757 ఓట్లు పోలయ్యాయి. ఆజాద్ సమాజ్‌పార్టీకి చెందిన దామోదర్ యాదవ్‌కు సుమారు 22 వేల ఓట్లు పోలయ్యాయి. గుజరాత్‌లోని మంజల్‌పుర్ నియోజకవర్గాన్ని బీజేపీ నిలబెట్టుకుంది. వడోదర జిల్లాలో ఉన్న ఆ నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థి సతీశ్ పటేల్ గెలుపొందారు. మాజీ మంత్రి యోగేశ్ పటేల్ జూన్ 2న మృతిచెందడంతో ఆ సీటుకు ఉప ఎన్నిక నిర్వహించారు. మంజల్‌పుర్ ఎన్నికలో కాంగ్రెస్, బీజేపీ మాత్రమే పోటీలో నిలిచాయి. గతం కంటే బీజేపీకి ఈ ఉపఎన్నికల్లో ఓట్లు తగ్గటం గమనార్హం.

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం


ఆగస్టు | మంగళవారం | 4 | 2026

జనరల్ న్యూస్


# ఆధారాలు ఉన్నా కూడా చర్యలు ఎక్కడ..?

- అర్షనపల్లి గ్రామపంచాయతీ గోల్‌మాల్ ఆరోపణలపై విచారణ ఎందుకు ముందుకు సాగడం లేదు..?
- ఆరోపణలపై సంబంధిత అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారు..?

**మన దునియా వరంగల్ జిల్లా నల్లబెల్లి అర్షనపల్లి:ఆగస్టు 03**


[redacted]

| | | | |
|---|---|---|---|
| 1 | 17/03/2026 | | 57000 |
| 2 | 17/03/2026 | | 15250 |
| 3 | 17/03/2026 | | 3500 |
| 4 | 17/03/2026 | | 11500 |
| 5 | 21/03/2026 | | 58000 |
| 6 | 21/03/2026 | | 31400 |
| 7 | 21/03/2026 | | 30000 |
| 8 | 21/03/2026 | | 30000 |
| 9 | 21/03/2026 | | 30000 |
| 10 | 21/03/2026 | | 40390 |
| 11 | 21/03/2026 | | 51980 |
| 12 | 21/03/2026 | | 69400 |
| 13 | 25/03/2026 | | 55000 |
| 14 | 25/03/2026 | | 40000 |
| 15 | 25/03/2026 | | 41000 |
| | | RIS... ERGY SYSTEM PVT LTD | 109150 |

అర్షనపల్లి గ్రామపంచాయతీలో ఆర్థిక అవకతవకలు జరిగాయని వస్తున్న ఆరోపణలు స్థానికంగా తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. ఈ వ్యవహారానికి సంబంధించిన పలు పత్రాలు, రికార్డులు అధికారుల దృష్టికి వెళ్లాయని స్థానికులు పేర్కొంటున్నప్పటికీ, ఇప్పటివరకు స్పష్టమైన విచారణ లేదా అధికారిక చర్యలు కనిపించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. గ్రామ పంచాయతీ నిధుల వినియోగం, బిల్లుల చెల్లింపులు, పరిపాలనా విధానాలపై వచ్చిన ఆరోపణలను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారా?




ఫిర్యాదులపై ప్రాథమిక విచారణ చేపట్టారా? లేకపోతే ఆలస్యానికి కారణాలేమిటి? అనే అనుమానాలు తలెత్తుతున్నాయి. ఈ వ్యవహారంలో వాస్తవాలు వెలుగులోకి రావాలంటే జిల్లా స్థాయి అధికారులు స్వతంత్ర విచారణ చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఆరోపణలు నిరాధారమైతే వాటిని అధికారికంగా ఖండించాలని, ఒకవేళ అవకతవకలు జరిగినట్లు తేలితే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. అర్షనపల్లి గ్రామపంచాయతీ వ్యవహారంపై సంబంధిత అధికారుల స్పందన కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు. ఈ ఆరోపణలపై పూర్తి స్థాయి విచారణ ఎప్పుడు ప్రారంభమవుతుంది? వాస్తవాలు ఎప్పుడు బయటపడతాయి? బాధ్యులపై చర్యలు ఉంటాయా? అనే సందేహాలు సమాధానం రావాల్సి ఉంది.

# భూభారతి ప్రాజెక్ట్‌లో ఫీల్డ్ టెక్నికల్ స్టాఫ్ సమస్యలు పరిష్కరించాలి





**భూ భారతి ప్రాజెక్ట్ ఫీల్డ్ టెక్నికల్ స్టాఫ్ సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.**

**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి:**

భూభారతి ప్రాజెక్ట్‌లో ఫీల్డ్ టెక్నికల్ స్టాఫ్ సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు ప్రజావాణిలో అదనపు కలెక్టర్ భుజంగరావు ను కలిసి వినతిపత్రం అందజేశారు. ధరణి ప్రాజెక్ట్ ప్రారంభమైనప్పటి నుంచి.. ఫీల్డ్ టెక్నికల్ ఉద్యోగుల అసోసియేషన్ స్టేట్ ఉమెన్ వింగ్ వైస్ ప్రెసిడెంట్ పసల వసుంధర మాట్లాడుతూ.. ధరణి ప్రాజెక్ట్ అమలులోకి వచ్చినప్పటి నుంచి తాము రెవెన్యూ విభాగానికి నిరంతరాయంగా సాంకేతిక సేవలందిస్తున్నామన్నారు. భూ భారతి ప్రాజెక్ట్‌లోనూ తాము పనిచేస్తున్నామని వివరించారు. తహశీల్దార్, రెవెన్యూ డివిజనల్ కార్యాలయాలు, కలెక్టరేట్, ఇతర రెవెన్యూ కార్యాలయాలలో ఆన్‌లైన్ భూ లావాదేవీలను నిర్వహించడం, మ్యుటేషన్ సేవలు, డేటా ధృవీకరణ, పోర్టల్ నిర్వహణ, సాంకేతిక సమస్యల పరిష్కారం అన్నింటిలోనూ తాము విధులు నిర్వహిస్తున్నామని వివరించారు.

ఉద్యోగ భద్రత లేక

తమకు రావాల్సిన జీతాలు నెలల తరబడిగా రావట్లేదని ఆమె వాపోయారు. జీతాలు రాకపోవడంతో తమ కుటుంబాలు అనేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాయని వాపోయారు. జిల్లావ్యాప్తంగా 33 మంది ఎఫ్‌టీఎస్ సిబ్బందికి నెలవారీగా జీతాలు ఇవ్వాలని.. బకాయిలు వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే సిబ్బంది సేవలను ఎప్పటిలాగే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

# ప్రజావాణికి 121 ఫిర్యాదులు





ప్రజావాణి కార్యక్రమానికి 121 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు



**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి :**

తమ సమస్యలను అదనపు కలెక్టర్ భుజంగరావు తో పాటు ట్రైనీ కలెక్టర్ సురేష్, డీఆర్ ఓ గీత, నగర పాలక సంస్థ కెబుషనర్ దిలీప్ కుమార్, జడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీఆప్లీజ్ సాయన్న లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ భుజంగరావు అధికారులను ఆదేశించారు. సహేతుక వివరణలతో కూడిన వివరాలను వెంటదివెంట ఆన్ లైన్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ భుజంగరావు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన

## ప్రజావాణిలో ఎంపీడీవోకు వినతిపత్రం అందజేసిన మందమర్రి మండల ఉపసర్పంచుల ఫోరం





**మన దునియా, ఆగస్టు 3, మంచిర్యాల జిల్లా**

గ్రామపంచాయతీల అభివృద్ధి పనులకు సంబంధించిన నిధుల చెల్లింపులో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జాయింట్ చెక్ పవర్ విధానాన్ని పూర్తిగా అమలు చేయాలని కోరుతూ మందమర్రి మండల ఉపసర్పంచుల ఫోరం ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో ఎంపీడీవోకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మందమర్రి మండల ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షుడు, చిర్రకుంట ఉపసర్పంచ్ గిర్నాటి జనార్ధన్ మాట్లాడుతూ, గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల బిల్లుల చెల్లింపుల కోసం రాష్ట్ర ప్రభుత్వం సర్పంచ్--ఉపసర్పంచ్‌లకు జాయింట్ చెక్ పవర్ అధికారాన్ని కల్పించిందని తెలిపారు. అయితే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్) ద్వారా చేపడుతున్న పనుల బిల్లులను ఉపసర్పంచ్‌లకు సంబంధం లేకుండా సర్పంచ్, పంచాయతీ కార్యదర్శుల సంతకాలతోనే డ్రా చేస్తున్నారని ఆరోపించారు. ఇది ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధమని పేర్కొన్నారు. రాష్ట్రంలోని కొన్ని జిల్లాలు, మండలాల్లో మాత్రం నిబంధనల ప్రకారం సర్పంచ్--ఉపసర్పంచ్‌ల జాయింట్ చెక్ పవర్ ద్వారానే నిధులు విడుదల చేస్తున్నారని తెలిపారు. అదే విధానాన్ని మందమర్రి మండలంలో కూడా అమలు చేసి, గ్రామపంచాయతీ నిధులను, సర్పంచ్--ఉపసర్పంచ్‌ల సంయుక్త సంతకాల ద్వారానే విడుదల చేయాలని ఎంపీడీవోను కోరినట్లు వెల్లడించారు. ప్రభుత్వ ఉత్తర్వులు, చట్ట నిబంధనలకు అనుగుణంగా జాయింట్ చెక్ పవర్ విధానాన్ని తప్పనిసరిగా అమలు చేయాలని, ఉపసర్పంచ్‌ల హక్కులను పరిరక్షించాలని గిర్నాటి జనార్ధన్ డిమాండ్ చేశారు.

## ప్రజావాణిలో ఎంపీడీవోకు వినతిపత్రం అందజేసిన మందమర్రి మండల ఉపసర్పంచుల ఫోరం


**మన దునియా, ఆగస్టు 3, మంచిర్యాల జిల్లా**



గ్రామపంచాయతీల అభివృద్ధి పనులకు సంబంధించిన నిధుల చెల్లింపులో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జాయింట్ చెక్ పవర్ విధానాన్ని పూర్తిగా అమలు చేయాలని కోరుతూ మందమర్రి మండల ఉపసర్పంచుల ఫోరం ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో ఎంపీడీవోకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మందమర్రి మండల ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షుడు, చిర్రకుంట ఉపసర్పంచ్ గిర్నాటి జనార్ధన్ మాట్లాడుతూ, గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల బిల్లుల చెల్లింపుల కోసం రాష్ట్ర ప్రభుత్వం సర్పంచ్--ఉపసర్పంచ్‌లకు జాయింట్ చెక్ పవర్ అధికారాన్ని కల్పించిందని తెలిపారు. అయితే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్) ద్వారా చేపడుతున్న పనుల బిల్లులను ఉపసర్పంచ్‌లకు సంబంధం లేకుండా సర్పంచ్, పంచాయతీ కార్యదర్శుల సంతకాలతోనే డ్రా చేస్తున్నారని ఆరోపించారు. ఇది ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధమని పేర్కొన్నారు. రాష్ట్రంలోని కొన్ని జిల్లాలు, మండలాల్లో మాత్రం నిబంధనల ప్రకారం సర్పంచ్--ఉపసర్పంచ్‌ల జాయింట్ చెక్ పవర్ ద్వారానే నిధులు విడుదల చేస్తున్నారని తెలిపారు. అదే విధానాన్ని మందమర్రి మండలంలో కూడా అమలు చేసి, గ్రామపంచాయతీ నిధులను, సర్పంచ్--ఉపసర్పంచ్‌ల సంయుక్త సంతకాల ద్వారానే విడుదల చేయాలని ఎంపీడీవోను కోరినట్లు వెల్లడించారు. ప్రభుత్వ ఉత్తర్వులు, చట్ట నిబంధనలకు అనుగుణంగా జాయింట్ చెక్ పవర్ విధానాన్ని తప్పనిసరిగా అమలు చేయాలని, ఉపసర్పంచ్‌ల హక్కులను పరిరక్షించాలని గిర్నాటి జనార్ధన్ డిమాండ్ చేశారు.

## నిర్మాణ పనులను నాణ్యతతో నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి:ఐటీ మంత్రి శ్రీధర్ బాబు"

**మన దునియా,పెద్దపల్లి జిల్లా:ఆగస్టు 03**



పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను తెలంగాణ ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు,పరిశీలించారు నిర్మాణంలో ఉన్న సమీకృత ఆర్డీవో కార్యాలయం, 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, నూతన మున్సిపల్ కార్యాలయ భవన నిర్మాణ పనులను అయన సోమవారం పరిశీలించారు. నిర్మాణ పనులను నాణ్యతతో నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆయన అధికారులకు సూచించారు. నిర్మాణ పనుల పురోగతిపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. సాధ్యమైనంత వరకు త్వరలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ప్రజలకు మెరుగైన ప్రభుత్వ సేవలు అందించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన కు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. అభివృద్ధి పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా పనులు వేగవంతం చేయాలని అధికారు లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజలు సంబంధిత అధికారు లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

## సుప్రీంకోర్టు నెంబర్ ఆఫ్ జడ్జెస్ బిల్లు ఆమోదం!

**మన దునియా న్యూఢిల్లీ:ఆగస్టు 03**



సుప్రీంకోర్టులో న్యాయమూర్తుల సంఖ్యను పెంచేందు కు కేంద్రం ప్రవేశ పెట్టిన సుప్రీంకోర్టు నెంబర్ ఆఫ్ జడ్జెస్ చట్ట సవరణ బిల్లు 2026 కు లోక్ సభ సోమవారం ఆమోదం తెలిపింది, సీజేఐ సహా జడ్జీల సంఖ్య 34 నుంచి 38 కి పెంచేందుకు ఈ బిల్లును రూపొందిం చారు. జడ్జిల సంఖ్య పెంపు తో కక్షిదారులకు ఇబ్బందులు కలగ కుండా కేంద్రం చర్య లు తీసుకుంటుందని ఎంపీ రఘునందన్ రావు చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో 2019లో ఒకసారి, ఇప్పుడు మరోసారి జడ్జిల సంఖ్య పెంచారని తెలిపారు. దేశ ప్రజలకు వేగంగా న్యాయం జరగాలనే ఉద్దేశంతోనే ఈ బిల్లులను కేంద్రం తీసుకొచ్చిందని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే ప్రజలకు సత్వర న్యాయం అందించేందుకు కేంద్రం రూ.7 వేల కోట్లు ఖర్చు చేసిం దని ప్రశంసించారు.

## బీహార్ ఉప ఎన్నికల్లో బీజేపీ ఓటమి!

**జన్ సురాజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిషోర్ ఘన విజయం!**

**మన దునియా,బీహార్:ఆగస్టు 03**



దేశ రాజకీయాల్లో ప్రముఖ ఎన్నికల వ్యూహకర్తగా పేరు గాంచిన జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్, ప్రత్యక్ష ఎన్నికల తొలి పోరులోనే సంచలన విజయం నమోదు చేశారు. బిహార్‌లోని అత్యంత ప్రాధాన్యత కలిగిన బంకీపూర్ అసెంబ్లీ నియోజక వర్గ ఉపఎన్నికలో ఆయన ఘనవిజ యం సాధించారు. బీజేపీ అభ్యర్థి, తన సమీప ప్రత్యర్థి అయిన నీరజ్ కుమార్ సిన్హాపై 20 వేల ఓట్లకు పైగా భారీ మెజార్టీతో విజ యాన్ని అందుకొని తొలిసారి చట్టసభలో అడుగుపెడుతున్నారు.బంకీపూర్ నియోజక వర్గం నుంచి వరుస గా ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన నితీన్ నబిన్ 2026 ఏప్రిల్ లో రాజ్యసభకు ఎన్నికవ్వడంతో ఈ స్థానానికి ఉపఎన్నిక అనివార్యమైంది. బీజేపీ తరఫున నీరజ్ కుమార్ సిన్హా, ఆర్‌జేడీ తరఫున రేఖా కుమారి గుప్తా బరిలోకి దిగారు. జులై 30న పోలింగ్ జరగ్గా, ఆగస్టు 3న ఫలితాలు వెల్లడయ్యాయి.1995 నుంచి బీజేపీకి తిరుగులేని కంచు కోటగా ఉన్న ఈ స్థానంలో మరోసారి గెలుపు ఖాయమని భావించిన కమలం నేతలకు పీకే రూపం లో ఊహించని భంగ పాటు ఎదురైంది. మొత్తం 31 రౌండ్ల లెక్కింపులో తొలి రౌండ్ నుంచే పీకే స్పష్టమైన ఆధిక్యాన్ని ప్రదర్శిస్తూ, రౌండ్ రౌండ్‌కూ మెజార్టీని పెంచుకుంటూ విజయాన్ని కైవసం చేసుకున్నారు.ఐక్యరాజ్యసమితిలో ప్రజారోగ్య నిపుణుడి గా పనిచేసిన ప్రశాంత్ కిశోర్, ఆ తర్వాత పొలిటికల్ కన్సల్టింగ్ సంస్థ 'ఐ-ప్యాక్' స్థాపించి రాజకీయ వ్యూహ కర్తగా మారారు. 2014 మోదీ ప్రచారం, 2015 బిహార్ మహాఘట్ బంధన్, 2019 ఏపీ వైఎస్సార్‌సీపీ, 2021 బెంగాల్ టీఎంసీ విజయాల్లో ఆయన కీలక పాత్ర పోషించారు.

## ఇంకెన్నాళ్లకు ప్రజావాణి సమస్యలకు పరిష్కారం

**మన దునియామంథని :ఆగస్టు 03**

పెద్దపల్లి జిల్లా మంథని రెవిన్యూ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహిం చే ప్రజావాణి కార్యక్ర మంలో ప్రజల సమ స్యలను అధికారులు పరిష్కరించడం లేదని బిజెపి మం థని పట్టణ ప్రధాన కార్యదర్శి సామల అశోక్, అన్నారు.మంథని బీజేపీ పట్టణ అధ్యక్షులు సబ్బని సంతోష్, ఆధ్వర్యంలో సోమవారం మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్‌లో నిర్వహిం చిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రజావాణిలో నెలల క్రితం సమర్పించిన వినతిపత్రాలు ఇప్పటికీ పరిష్కారం కాకపోవడం చోచనీయమన్నారు. ఇటీవల అందించిన ఫిర్యాదులకూ ఎలాం టి స్పందన లేకపోవ డం అధికారుల నిర్ల క్ష్యానికి నిదర్శనమని ఆయన విమర్శిం చారు. ఇంకెన్నాళ్లకు ప్రజావాణి సమస్య లను పరిష్కరిస్తారని వారు ప్రశ్నించారు. ప్రజావాణి ప్రజల గోడు వినే వేదికా లేక దరఖాస్తులు స్వీకరించి ఫైళ్ల కుప్ప ల్లో పక్కన పెట్టే కార్య క్రమమా అని వ్యాఖ్యానించారు.తాజాగా ప్రజావాణిలో అందిన ప్రతి ఫిర్యా దుపై తీసుకున్న చర్యలు, ఇంకా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల వివరాల ను ప్రజలకు బహిర్గ తం చేయాలని అయన డిమాండ్ చేశారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష స్వయంగా చొరవ తీసుకుని సంబంధిత అధికారు లతో సమీక్ష నిర్వహిం చి, ప్రజావాణిలో వచ్చిన ప్రతి ఫిర్యా దుకు గడువులోగా పరిష్కారం చూపేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.ప్రజల సమస్యల పరిష్కారంలో అధి కారులు ఇదే నిర్లక్ష్య ధోరణిని కొనసాగిస్తే, బాధితులతో కలిసి మంథని ఆర్‌డీఓ కార్యాలయం ఎదుట త్వరలోనే పెద్ద ఎత్తు న ధర్నా చేపడతా మని సామల అశోక్ హెచ్చరించారు.




## అనుమతి లేకుండా ప్రభుత్వ స్థలంలో శివాజీ విగ్రహం ఏర్పాటుకు భూమిపూజ.

**మాజీ సర్పంచి సహా పలువురిపై కేసు**

**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి:**




2026 జనవరి 9న నిర్వహించిన సమావేశంలో గ్రామ పంచాయతీ కార్యాలయం పక్కన ఉన్న సుమారు 200 చదరపు గజాల ప్రభుత్వ స్థలంలో మహిళా సంఘ భవనం నిర్మించాలని తీర్మానం చేసినట్లు తెలిపారు.నిజామాబాద్ జిల్లా ఆకులకొండూరు గ్రామంలో ప్రభుత్వ స్థలంలో ఎటువంటి అధికారిక అనుమతులు లేకుండా శివాజీ విగ్రహం ఏర్పాటు చేసేందుకు భూమిపూజ నిర్వహించిన ఘటన వివాదానికి దారితీసింది.గ్రామ పంచాయతీ కార్యదర్శి ఫిర్యాదు మేరకు నిజామాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో మాజీ సర్పంచితో పాటు పలువురిపై కేసు నమోదు చేశారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి పాపయ్యగారి పాపేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం.. ఆయన 2026 జూన్ 1 నుంచి ఆకులకొండూరు గ్రామ పంచాయతీలో విధులు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ పరీక్షల్లో అక్రమాలకు ఇక చెక్: సవరణ చట్టం-2026కి రాష్ట్రపతి ఆమోదం..అధికారిక గెజిట్ విడుదల!

**మహిళా భవనం కోసం..**

గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో 2026 జనవరి 9న నిర్వహించిన సమావేశంలో గ్రామ పంచాయతీ కార్యాలయం పక్కన ఉన్న సుమారు 200 చదరపు గజాల ప్రభుత్వ స్థలంలో మహిళా సంఘ భవనం నిర్మించాలని తీర్మానం చేసినట్లు తెలిపారు.అయితే ఆదివారం (2026 ఆగస్టు 2న) ఉదయం సుమారు 8:30 గంటల సమయంలో మాజీ సర్పంచి అశోక్ తన అనుచరులు చంద్రకాంత్, ఆసాది శివ, పీర్రాజు, దాచారం మోహన్, రఘుపతి లక్ష్మణ్, రవికాంత్, మెట్టు ఆదిత్య, ఆసాది ప్రమోద్, సొంతం రవి, నితిన్ చైన్‌లతో కలిసి గ్రామ పంచాయతీ తీర్మానం, సంబంధిత అధికారుల అనుమతులు లేకుండానే అదే ప్రభుత్వ స్థలంలో శివాజీ విగ్రహం ఏర్పాటు కోసం భూమిపూజ నిర్వహించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.

**పోలీసుల హెచ్చరిక..**

ఈ ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు వెల్లడించారు. ఘటనకు సంబంధించిన అన్ని అంశాలను పరిశీలించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ సందర్భంగా ప్రజలకు పోలీసులు సూచనలు జారీ చేశారు. ప్రభుత్వ స్థలాల్లో విగ్రహాల ఏర్పాటు, నిర్మాణాలు, ఇతర కార్యక్రమాలను చేపట్టే ముందు సంబంధిత శాఖల నుంచి తప్పనిసరిగా అనుమతులు పొందాలని, నిబంధనలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.

## ఆగస్టు 16 లోపు ఈ- కేవైసీ తప్పనిసరి!

**మన దునియా,న్యూఢిల్లీ:ఆగస్టు 03**




భారతదేశంలో ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ విషయంలో అనేక కొత్త నిబంధ నలు చోటుచేసుకు న్నాయి, బుకింగ్ నియమాల నుండి సిలిండర్ డెలివరీ నియమాల వరకు అన్ని మారిపోయా యి వాణిజ్య గృహ వినియోగ సిలిండర్ల ధరలు రెండుసార్లు పెరిగాయి, ఈ నేపథ్యంలోనే ఈ -కేవైసీకి సంబంధించి ఒక కొత్త నియమం నిర్దేశించారు.గ్యాస్ కనెక్షన్ ఉన్న ప్రతి కుటుంబం ఈ నెల 16 లోగా తప్పని సరిగా ఈ-కేవైసీ పూర్తిచేయాలని చమురు మార్కెటింగ్ సంస్థలు నిబంధన విధించడంతో వినియోగదారులు ఉరుకులు పరుగులు పెడుతున్నారు. గ్యాస్ ఏజెన్సీల వద్ద క్యూలో నిలబడే తిప్పలు తప్పించేం దుకు డెలివరీ సిబ్బం ది ద్వారా ఇంటి వద్ద కే ఈ-కేవైసీ సౌకర్యాన్ని అందుబాటులోకి తెచ్చినా.. ఇతర సమస్యలు వారిని వెంటాడుతున్నాయి. గ్యాస్ కనెక్షన్‌దారు విదేశాల్లో ఉండటం, మరణించడం, వృద్ధుల వేలిముద్రలు పడకపోవడంతోపాటు... ఆధార్, గ్యాస్ వివరా ల్లో తేడాలు, ఒకే కుటుంబంలో రెండు కనెక్షన్లు ఉండటం వంటి సమస్యలకు సరైన పరిష్కారం లభించక పోవడంతో అనేక కుటుంబాలు ఇబ్బందులు పడుతు న్నాయి. ఇటీవల అంతర్జాతీయంగా నెలకొన్న యుద్ధ పరిస్థితుల ప్రభావం ఇంధన మార్కెట్‌పై పడటంతో ఎల్పీజీ సరఫరాపై ఒత్తిడి ఏర్పడింది. దీంతో రాష్ట్రంలోనూ సరఫరా ఆలస్యం, బుకింగ్ డెలివరీ మధ్య తీవ్ర జాప్యం జరిగేది. ఈ నేపథ్యం లో అందుబాటులో ఉన్న ఎల్పీజీని నిజ మైన గృహ వినియో గదారులకే అందించ డంతోపాటు బోగస్, డూప్లికేట్, దీర్ఘకాలం గా వినియోగంలో లేని కనెక్షన్లను గుర్తిం చి తొలగించడంపై చమురు సంస్థలు దృష్టి పెట్టాయి. వినియోగదారు ఆధార్, బయోమెట్రిక్ వివరాలను అనుసం ధానం చేయడం ద్వారా.. అసలు లబ్ధి దారును గుర్తించేం దుకు ఈ-కేవైసీని విస్తృతంగా అమలు చేస్తున్నాయి.

## ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి కేసులో మరో ట్విస్ట్.. గదిలో ప్రేమలేఖలు..

**మన దునియా,హైదరాబాద్: ఆగస్టు 03**




ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి కేసులో మరో ట్విస్ట్ చోటుచేసుకుంది. అతడికి మరో మహిళతోనూ సన్నిహిత సంబంధాలున్నట్టు పోలీసులు గుర్తించారు. ఉదయ్ కృష్ణారెడ్డి గదినుంచి ప్రేమలేఖలను స్వాధీనం చేసుకున్నారు. తాజాగా, అశోక్‌నగర్‌లోని ఉదయ్ రూమ్‌లో క్రైమ్ సీన్ రీకన్‌స్ట్రక్షన్ చేసిన పోలీసులు రెండు ప్రేమలేఖలు, ల్యాప్‌టాప్, ఫోన్, కత్తి స్వాధీనం చేసుకున్నారు. ఏపీకి చెందిన వివాహితతో అతడికి సాన్నిహిత్యం ఉన్నట్టు గుర్తించారు. ఆ మహిళకు 2014లో వివాహమైంది. ఆమెకు ఓ కుమారుడు ఉన్నాడు. 2023 నుంచి ఆమె భర్తకు దూరంగా ఉంటోంది.ఈ సమయంలో ఉదయ్ కృష్ణారెడ్డితో ఆ మహిళకు స్నేహం ఏర్పడింది. ఇద్దరి మధ్యా సాన్నిహిత్యం ఏర్పడ్డాక లివ్ ఇన్ రిలేషన్‌లో ఉందామని అతడు కోరాడు. చట్టప్రకారం భర్తతో విడాకులు రాకపోవటంతో ఆమె లివ్ ఇన్‌లో ఉండటానికి తిరస్కరించినట్లు సమాచారం. ఆ మహిళను ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో మరో బాధితురాలైన మహిళా ట్రైనీ ఐపీఎస్ కలిశారు. ఉదయ్ ప్రవర్తన గురించి ఇద్దరూ మాట్లాడుకున్నట్టు విచారణలో తేలింది. ఉదయ్ తనపై దాడి చేయటమే కాకుండా విపరీత ప్రవర్తనతో ఇబ్బంది పెడుతున్నట్లు మహిళా ట్రైనీ ఐపీఎస్.. ఆ మహిళతో చెప్పారు.మహిళా ట్రైనీ ఐపీఎస్ చెప్పిన విషయాల కారణంగా ఆ మహిళ ఉదయ్‌ను దూరం పెట్టింది. ఉదయ్ కృష్ణారెడ్డి మహిళా ట్రైనీ ఐపీఎస్ గదిలోకి ప్రవేశించి ఫోన్ లాక్కున్నాడనే ఆరోపణలకు సంబంధించి పోలీసులు ఆధారాలు సేకరించారు. 20 మంది వాంగ్మూలాలు నమోదు చేశారు. పోలీసులు ఉదయ్ కృష్ణారెడ్డిని కస్టడీకి తీసుకుని మరింత దర్యాప్తు చేయాలని యోచిస్తున్నారు..

మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం



# ఏడేళ్ల బాలికను వివస్త్రను చేసిన ఒకరికి ఏడేళ్ల కఠిన జైలుశిక్ష

**పోక్సో చట్ట ప్రకారం మరో ఐదేళ్ల కారాగారం**
**బాలికకు రెండు లక్షల రూపాయల పరిహారం**
**చెల్లింపునకు నిజామాబాద్ జిల్లా న్యాయసేవ అధికార సంస్థకు సిపార్సు**
**నిజామాబాద్ జిల్లా ప్రత్యేక పోక్సో కోర్టు జడ్జి ధర్మవరపు వరూధిని తీర్పు**

**నిజామాబాద్ జిల్లా: మన దునియా ప్రతినిధి:**

ఒక ఏడేళ్ల బాలికను వివస్త్రను చేయడం ఆ పై లైంగిక దాడి చేసిన బింగి అంకుష్ కు ఏడు, ఐదు సంవత్సరాల కఠిన కారాగార శిక్షలు విధిస్తూ నిజామాబాద్ ప్రత్యేక పోక్సో కోర్టు జడ్జి ధర్మవరపు వరూధిని సోమవారం తీర్పు చెప్పారు. కోర్టు తీర్పులోని వివరాలు. నిజామాబాద్ నగరంలోని ఒక కాలోనిలో నివాసముండే నలభై సంవత్సరాల బింగి అంకుష్ తన ఎదురింటిలో తల్లితండ్రులతో కలిసి ఉన్న ఏడేళ్ల బాలికపై చెడు ద్రుష్టి కలిగి ఉన్నాడు.2020 మార్చి, 20 న సాయంత్రం ఐదు గంటల సమయంలో ఇంటి పైన ఏడు సంవత్సరాల బాలిక దుస్తులు పైకి జరిపిన అంకుష్ తన తొడలపైన కూర్చుండబెట్టుకునడం చూసిన ఎదురింటి మహిళ కేకలు వేయడంతో అక్కడి నుండి పారిపోయాడు. బాలిక తల్లి పిర్యాదు స్వీకరించిన పోలీసులు పూర్తిస్తాయిలలో నేర విచారణ నిర్వహించిన అనంతరం కోర్టులో అభియోగ పత్రం దాఖలు చేశారు. కోర్టు నేర న్యాయ విచారణలో భాగంగా బాలిక వాంగ్మూలంతో పాటు సాక్షుల వాంగ్మూలాలు నమోదు చేసిన కోర్టు ధ్రువీకరించుకున్న పత్రాలు మార్క్ చేసింది. సాక్షధారాల అనుసారం ముద్దాయి బింగి అంకుష్ ను దోషిగా నిర్ధారించింది. భారత శిక్షస్మృతి సెక్షన్ 354 (బి ) నేరపూరిత బల ప్రయోగంతో వివస్త్రను చేసిన నేరంకుగాను ఏడు సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు పది వేల రూపాయల జరిమానా విధించారు. జరిమానా చెల్లించని యెడల అదనంగా మూడు నెలల జైలుశిక్ష



అనుభవించాలని తీర్పులో పేర్కొన్నారు. లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ చట్టం –2012 సెక్షన్ 7 లైంగిక దాడి నేరంకు గాను ఐదు సంవత్సరాల కఠిన జైలుశిక్షతో పాటు ఐదు వేల రూపాయల జరిమానా విధించారు. జరిమానా చెల్లించకుంటే అదనంగా రెండు నెలల జైలుశిక్ష అనుభవించాలని అదనపు జిల్లా సెషన్స్ జడ్జి వరూధిని తమ తీర్పులో వ్రాశారు. పోలీసుల తరపున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ నరసింహ రెడ్డి ప్రాసిక్యూషన్ నిర్వహించారు. బాలికకు రెండు లక్షల రూపాయల పరిహారానికి సిపార్సు లైంగిక దాడికి గురైన బాలికకు నిజామాబాద్ జిల్లా న్యాయసేవ అధికార సంస్థ రెండు లక్షల రూపాయల పరిహారం అందజేయాలని జడ్జి వరూధిని సిపార్సు చేశారు. జాతీయ న్యాయసేవల ప్రాధికార సంస్థ నాల్సా దేశ వ్యాప్తంగా బాధితుల నష్ట పరిహార పథకంను అమలు చేస్తున్నది. క్రిమినల్ నేరాలలో తల్లితండ్రులను కోల్పోయిన పిల్లలు, పోక్సో కేసులలో తీవ్రమైన లైంగిక దాడులకు గురైన పిల్లలకు ఈ పథకంలో భాగంగా నేర తీవ్రతనుబట్టి పరిహారం అందజేస్తారు.

# న్యాయం అందించాలి : ఎస్పీ రాజేష్ చంద్ర

- **నేరాల నివారణతో పాటు ప్రతి కేసులో వేగవంతమైన దర్యాప్తు చేపట్టి బాధితులకు సత్వర న్యాయం అందించాలని ఎస్పీ రాజేష్ చంద్ర**

**ఉమ్మడి నిజామాబాద్ జిల్లా మన దునియా:ప్రతినిధి :**

కామారెడ్డి,జిల్లా బాధితులకు సత్వర న్యాయం అందించాలి : ఎస్పీ రాజేష్ చంద్ర నేరాల నివారణతో పాటు ప్రతి కేసులో వేగవంతమైన దర్యాప్తు చేపట్టి బాధితులకు సత్వర న్యాయం అందించాలని ఎస్పీ రాజేష్ చంద్ర అధికారులను ఆదేశించారు.నేరాల నివారణతో పాటు ప్రతి కేసులో వేగవంతమైన, నాణ్యమైన దర్యాప్తు చేపట్టి బాధితులకు సత్వర న్యాయం అందించాలని ఎస్పీ రాజేష్ చంద్ర అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా స్థాయి పోలీసు అధికారులతో నెలవారీ సమీక్ష నిర్వహించారు.

**కామారెడ్డి. పెండింగ్ కేసులపై..**

పెండింగ్‌లో ఉన్న కేసుల పురోగతిని పరిశీలిస్తూ గ్రేవ్ కేసుల్లో స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ ప్రకారం దర్యాప్తు పూర్తి చేసి నిర్ణీత గడువులోగా చార్జ్‌షీట్లు దాఖలు చేయాలని సూచించారు. గ్రేవ్, నాన్–గ్రేవ్, పోక్సో, మహిళలపై నేరాలు, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ, మిస్సింగ్, ఎన్‌బీడబ్ల్యూ తదితర కేసుల్లో సైంటిఫిక్ ఎవిడెన్స్, సాంకేతిక ఆధారాలను సమర్థంగా వినియోగించి నిందితులకు శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలన్నారు. సీసీటీఎన్‌ఎస్ ద్వారా కేసు రికార్డులను నిర్ణీత సమయంలో అప్‌లోడ్ చేయాలని, వాటిని క్రమం తప్పకుండా పరిశీలించాలని తెలిపారు. పోలీస్ స్టేషన్లకు వచ్చే ప్రతి ఫిర్యాదుదారునితో మర్యాదపూర్వకంగా వ్యవహరించి వారి సమస్యలను శ్రద్ధగా విని పరిష్కరించాలని, స్పందనలో మానవీయ దృక్పథం, సేవల్లో వేగం, దర్యాప్తులో నిబద్ధత ఉండాలని ఎస్పీ పేర్కొన్నారు.

**కామారెడ్డి గంజాయి రవాణాపై కఠిన చర్యలు**

జిల్లాలో గంజాయి, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, ఆర్థిక నేరాలు, సైబర్ మోసాలు, ఆన్‌లైన్ మోసాలపై ప్రత్యేక దృష్టి సారించి కఠినచర్యలు తీసుకోవాలని ఎస్పీ ఆదేశించారు. సైబర్ బాధితులకు తక్షణ స్పందన అందించడంతో పాటు కోల్పోయిన డబ్బులు తిరిగి వచ్చేలా చర్యలు చేపట్టాలని, ప్రజల్లో సైబర్ నేరాలపై నిరంతర అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. నేరాల నివారణలో భాగంగా ప్రతి అధికారి గ్రామాలను క్రమం తప్పకుండా సందర్శించి ప్రజలతో సమన్వయం



పెంచుకోవాలని, వాట్సాప్ గ్రూపుల ద్వారా సమాచార వ్యవస్థను బలోపేతం చేసి కమ్యూనిటీ పోలీసింగ్‌ను మరింత సమర్థంగా అమలు చేయాలని తెలిపారు. రౌడీషీటర్లు, నేర చరిత్ర కలిగిన వ్యక్తుల కదలికలపై నిరంతర నిఘా ఉంచి బైండోవర్ చర్యలు చేపట్టాలని, అవసరమైతే కొత్త రౌడీషీట్లు తెరవాలని సూచించారు.

**కామారెడ్డి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా..**

ప్రతి గ్రామం, పట్టణంలోని ఎంట్రీ–ఎగ్జిట్ పాయింట్లు, ప్రధాన కూడళ్లు, వ్యాపార సముదాయాలు, ప్రార్థనా స్థలాలు, పరిశ్రమలు, పెట్రోల్ బంకులు, దాబాల వద్ద కమ్యూనిటీ సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని ఎస్పీ తెలిపారు. ఇప్పటికే ఉన్న కెమెరాలను తరచూ తనిఖీ చేసి సాంకేతిక సమస్యలు ఉంటే వెంటనే మరమ్మతులు చేయించాలని ఎస్‌హెచ్‌వోలకు ఆదేశించారు. డయల్–100కు వచ్చే ప్రతి కాల్‌పై వెంటనే స్పందించి బాధితులకు తక్షణ సహాయం అందించాలని, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, నాకాబందీలు, నైట్ పెట్రోలింగ్‌ను సమర్థంగా నిర్వహించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగంపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ నరసింహారెడ్డి, డీఎస్పీలు మధుసూధన్, శ్రీనివాసరావు, విఠల్ రెడ్డి, ఉదయ్ భాస్కర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ మధుసూదన్, సీఐలు, ఆర్ఐలు, ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

# రేపటి నుంచి నీట్- యూజీ కౌన్సిలింగ్!

**మన దునియా,న్యూఢిల్లీ:ఆగస్టు 03**




దేశవ్యాప్తంగా ఎంబీబీఎ స్, బీడీఎస్, వంటి మెడికల్ కోర్సుల్లో ప్రవేశాల కోసం ఎదురుచూస్తున్న విద్యార్థులకు కీలక అప్డేట్, నీట్ –యూజీ, 2026 అడ్మిషన్ల కోసం అధికారిక కౌన్సిలింగ్ షెడ్యూల్ విడుదలైంది, ఆల్ ఇండియా కోట ఏఐక్యూ, సెంట్రల్ యూనివర్సి టీతో పాటు.. రాష్ట్ర కోట కౌన్సిలింగ్ కు సంబం ధించిన ముఖ్యమైన అధికారిక తేదీలను ప్రకటించింది. ఈనెల ఆగస్టు 4వ తేదీ నుంచి తొలి రౌండు కౌన్సిలింగ్ ప్రక్రియ ప్రారంభం కానుంది, ఆగస్టు 5 నుంచి 12వ తేదీ వరకు రిజిస్ట్రేషన్లు పేమెంట్ చేసేందుకు అవకాశం ఉంటుందని తెలిపింది,ఆగస్టు 6 నుంచి 13వ తేదీ వరకు ఛాయిస్ ఫిల్లింగ్/ లాకింగ్, ఆగస్టు 13వ తేదీ నుంచి 16వ తేదీ వరకు నీట్ అలాట్ మెంట్ , ఆగస్టు 17న తొలి రౌండు ఫలితాలను ప్రకటిస్తారు. సీట్లు సాధించిన విద్యార్థు లు ఆగస్టు 18 నుంచి 22 వరకు రిపోర్టింగ్ చేయవలసి ఉంటుంది.

# ఆదివాసీలపై అటవీఅధికారుల పాశవిక దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

- **దాడి చేసిన అధికారులపై సత్వరమే తగు చర్యలు చేపట్టాలి**
- **దాడిలో గాయపడిన యువకులకు ప్రభుత్వమే వైద్యం అందించాలి**
- **గాయపడిన యువకులకు తగిన నష్ట పరిహారం చెల్లించాలి**
- **ఆదివాసి సేన తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్**

**మన దునియా,మంచిర్యాల జిల్లా జన్నారం,ఇంధన్ పల్లి: ఆగస్టు 03**



మంచిర్యాల జిల్లా జన్నారం మండలం ఇంధన్ పల్లి అటవీ ప్రాంతం పరిధిలో ఆదివాసి యువకులపై కొంత మంది అటవీ అధికారులు పాశవికంగా దాడి చేసి వారిని ఎవరికీ తెలియని రహస్య ప్రదేశంలో నిర్బంధించి ఉంచటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆదివాసి సేన తెలంగాణ రాష్ట్ర కమిటి ఒక ప్రకటనలో తెలిపినది. ఈ సందర్భంగా ఆదివాసి సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కోవ దౌలత్ రావు మొకాశి మాట్లాడుతూ గతంలో నిర్మల్ జిల్లా కడెం మండలం నచ్చన్ ఎల్లాపూర్ గ్రామస్థులపై కూడా అటవీ అధికారులు దాడులు చేసినారని, ఇప్పుడు ఇంధన్ పల్లి అటవీ ప్రాంతంలో చేపలు పట్టటానికి వెళ్ళిన ఆదివాసి యువకులపై దాడి చేసి నిర్బంధించటం సిగ్గు చేటని, ఇలాంటి సంఘటనలు రోజు రోజుకు పెరిగి పోతున్నాయని, ఇవి భవిష్యత్తులో మరో ఉద్యమానికి దారి తీస్తాయని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి దాడి చేసిన అధికారులపై సత్వరమే చర్యలు చేపట్టాలని, గాయపడిన యువకులకు ప్రభుత్వమే వైద్యం అందించి తగిన నష్ట పరిహారం చెల్లించాలని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తక్షణమే తగు ఆదేశాలు జారీచేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేని ఎడల ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా అన్ని ఆదివాసి సంఘాలు, అన్ని వర్గాలతో కలిసి ఆందోళనలు, ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

# ఒత్తిడిని తగ్గించుకోవాలంటే ఏం చేయాలో తెలుసా?

ఈ రోజుల్లో ఉద్యోగ రీత్యా లేదా ప్రేమ, డబ్బు లేదా ఫ్యామిలీ పరంగా ఏదయినా కారణం చేత చాలామంది టెన్షన్ లేదా ఒత్తిడికి గురవుతారు. దీని వలన మన మానసిక ఆరోగ్యం దెబ్బతింటుంది. ప్రతి చిన్న దానికి ఎక్కువగా ఆలోచించడం వలన కూడా టెన్షన్, ఒత్తిడి వంటివి పెరుగుతాయి. మనం ఇతరులతో ఎలా మాట్లాడాలి వారు మనకు ఎలా స్పందిస్తారో ముందుగా ఊహించుకొని మనం అనుకున్న అంచానాలు రీచ్ అవ్వకపోయినా ఒత్తిడికి గురవుతారు. కాబట్టి మనం ప్రతి విషయంలో ఎలా జరిగిన దానిని స్వీకరించగలగాలి అంతేగాని దాని గురించి ఆలోచిస్తూ ఉండకూడదు. మన మూడ్ సరిగ్గా లేకపోయిన ఆ సమయంలో మనం తీసుకునే నిర్ణయాలు చెడుగా ఉంటాయి. దీని వలన మనం అవతలివారిలో నెగిటివిటీ ని పెంచిన వారమవుతాము. తరువాత మనం వారు మన గురించి ఏమి ఆలోచిస్తున్నారో అని అనుకుంటూ ఉంటాము ఇలా ఆలోచనలతో ఒత్తిడికి గురవుతాము. కాబట్టి మన మూడ్ బాగోలేనప్పుడు ఎటువంటి నిర్ణయాలు తీసుకోకపోవడమే మంచిది. లావుగా ఉన్నామని లేదా సన్నగా ఉన్నామని లేదా ఏదయినా మానసిక, శారీరక సమస్య వచ్చినా కొందరు చాలా బాధపడుతుంటారు. అంతే కానీ సమస్యకు పరిష్కారం వెతకరు. కాబట్టి మనం ఏదయినా సమస్య వచ్చినప్పుడు బాధపడకుండా దానికి పరిష్కారం వెతకాలి. ఈ మధ్య చాలామంది దానిలోనే సినిమాలు, సీరియళ్లు, షోస్ చూస్తున్నారు కాబట్టి దీని వలన మనం ఎక్కువ సమయం స్క్రీన్ మీద గడుపుతున్నారు. దీని వలన మెంటల్ హెల్త్ ఇష్యూస్ వచ్చే అవకాశం ఉంది. కాబట్టి మనం లో సినిమాలు, సిరీస్ లు చూసేటప్పుడు మధ్యమధ్యలో బ్రేక్ ఇస్తూ ఉండాలి దాని వలన మన ఆరోగ్యానికి మంచిది. ఒత్తిడి వలన మనకు గుండె సమస్యలు, ఆస్తమా, హైపర్ టెన్షన్, జుట్టు రాలడం వంటి సమస్యలు వస్తాయి. ఒత్తిడిని, టెన్షన్ ను తగ్గించుకోవడానికి మనం మొదట ఎక్కువగా ఆలోచించడం తగ్గించు కోవాలి. ఇంకా యోగా, ధ్యానం వంటివి చేస్తూ ఉండాలి. వీటి వలన రిలీఫ్ గా ఉంటుంది.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

## సెర్వైకల్ నొప్పితో బాధపడుతున్నారా?



ఈ డిజిటల్ యుగంలో చాలా మంది గంటల తరబడి కంప్యూటర్, ల్యాప్‌టాప్ లేదా మొబైల్‌పై పని చేస్తారు. దీని వల్ల మెడ, భుజాలపై ఒత్తిడి పెరుగుతుంది. ఈ కారణంగా చాలా మంది సెర్వైకల్ స్పాండిలైటిస్ లేదా మెడ నొప్పి సమస్యను ఎదుర్కొంటారు. ఈ డిజిటల్ యుగంలో చాలా మంది గంటల తరబడి కంప్యూటర్, ల్యాప్‌టాప్ లేదా మొబైల్‌పై పని చేస్తారు. దీని వల్ల మెడ, భుజాలపై ఒత్తిడి పెరుగుతుంది. ఈ కారణంగా చాలా మంది సెర్వైకల్ స్పాండిలైటిస్ లేదా మెడ నొప్పి సమస్యను ఎదుర్కొంటారు. మెడలో బిగుసుకుపోవడం, భుజాలలో ఒత్తిడి, తలనొప్పి, వీపు నొప్పి వంటివి సెర్వైకల్ లక్షణాలుగా ఉండవచ్చు. సెర్వైకల్ నొప్పిని తగ్గించడానికి మీరు కొన్ని వ్యాయామాల సహాయం తీసుకోవచ్చు. ఈ వ్యాయామం మెడ బిగుసుకుపోవడాన్ని తగ్గిస్తుంది. కండరాలను సడలిస్తుంది. ఈ వ్యాయామం చేయడానికి నిటారుగా కూర్చోండి లేదా నిలబడండి. ఆ తర్వాత మెడను నెమ్మదిగా ముందుకు వంచండి. ఆపై వెనుకకు వంచండి. ఈ ప్రక్రియను 5 నుండి 10 సార్లు చేయండి. దీని వల్ల సెర్వైకల్ నొప్పి తగ్గవచ్చు. ఇది మెడ సౌలభ్యాన్ని పెంచుతుంది. రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. ఈ వ్యాయామం చేయడానికి తలను నెమ్మదిగా కుడి వైపుకు తిప్పండి. కొన్ని సెకన్ల పాటు ఆపండి. ఆ తర్వాత తలను ఎడమ వైపుకు తిప్పండి. రెండు దిశలలో ఒక్కొక్కటి 5 సార్లు చేయండి. ఇది మెడ పక్కని కండరాలకు ఉపశమనం కలిగిస్తుంది. తలను నెమ్మదిగా కుడి వైపుకు వంచండి (చెవిని భుజం వైపు తీసుకురండి). 10 సెకన్ల పాటు ఆపండి. ఆపై ఎడమ వైపుకు పునరావృతం చేయండి. ఈ ప్రక్రియను 3-4 సార్లు చేయండి. ఈ భంగిమ మీ మెడ స్థానాన్ని మెరుగుపరుస్తుంది. సెర్వైకల్ నొప్పిని తగ్గిస్తుంది. దీన్ని చేయడానికి మీ వీపు, మెడను నిటారుగా ఉంచండి. ఆపై గడ్డాన్ని మెడ వైపు నెమ్మదిగా లోపలికి లాగండి. 5 సెకన్ల పాటు ఆపి, ఆ తర్వాత సాధారణ స్థితికి తిరిగి వెళ్లండి. దీన్ని 10 సార్లు పునరావృతం చేయండి.

## బీపీతో ఇబ్బందిపడుతున్నారా?

రక్తపోటు రోగులు తరచుగా బలహీనతను అనుభవిస్తారు. అలాంటి సమయాల్లో అరటిపండు శరీరానికి ఫ్రక్టోజ్, గ్లూకోజ్ వంటి సహజ చక్కెర ద్వారా శక్తిని అందిస్తుంది. అరటిపండు.. ప్రతి సీజన్‌లో ప్రతిచోటా సులభంగా లభించే పండు. ఇది ఒక సూపర్ ఫుడ్. వైద్యుల నుండి డైటీషియన్ల వరకు అందరూ రోజూ తినాలని సిఫార్సు చేస్తారు. ముఖ్యంగా బిపి రోగులకు ఇది ఒక దివ్యౌషధం లాంటిది. బీపీ రోగులు రోజూ ఒక అరటిపండు తినాలని వైద్యులు సలహా ఇస్తారు. వైద్యులు ఇచ్చిన ఈ చిన్న సలహా అధిక రక్తపోటు రోగుల జీవితాన్ని మార్చగలదు. అయితే బీపీ ఉన్నవారికి అరటిపండు ఎందుకు అంత ప్రత్యేకమైనదో? అరటిపండులో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఇది సోడియంను సమతుల్యం చేస్తుంది. రక్తపోటును సహజంగా నియంత్రిస్తుంది. అధిక బీపీకి పొటాషియం సహజ శత్రువు అని వైద్యులు అంటున్నారు. ఒక మధ్య తరహా అరటిపండులో దాదాపు 422ఎగ్రా పొటాషియం ఉంటుంది. అమెరికన్ జర్నల్ ఆఫ్ ఫిజియాలజీ-రీనల్ ఫిజియాలజీలో ప్రచురితమైన ఒక కొత్త అధ్యయనంలో అధిక పొటాషియం తీసుకోవడం అనుకరణ కాలియురేసిస్, నాట్రియురేసిస్, బీపీని గణనీయంగా తగ్గిస్తుందని కనుగొంది. ఎక్కువ సోడియంతో కూడా ప్రయోజనాలను పొందవచ్చు. రక్తపోటు రోగులు తరచుగా బలహీనతను అనుభవిస్తారు. అలాంటి సమయాల్లో అరటిపండు శరీరానికి ఫ్రక్టోజ్, గ్లూకోజ్ వంటి సహజ చక్కెర ద్వారా శక్తిని అందిస్తుంది. అది కూడా ఎటువంటి దుష్ప్రభావాలు లేకుండా. అందుకే దీనిని సూపర్ ఫుడ్ అని పిలుస్తారు. బీపీ రోగులకు ఇది ప్రయోజనకరంగా ఉంటుంది. అరటిపండును ఒక పరిపూర్ణ ఆరోగ్య చిరుతిండిగా పరిగణిస్తారు. అరటిపండు రుచికరమైనది మాత్రమే కాదు తక్కువ కేలరీలు, అధిక పోషకాలు కలిగిన పండు కూడా. మీరు దీన్ని ఉదయం ఎప్పుడైనా తినవచ్చు. స్నాక్స్ సమయంలో లేదా నడక తర్వాత. దీనివల్ల శరీరానికి మంచి శక్తి, పోషకాలు లభిస్తాయి. అరటిపండ్లలో ఉండే విటమిన్ బి6, మెగ్నీషియం రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి. ఒత్తిడిని తగ్గించడంలో కూడా సహాయపడతాయి. ప్రతిరోజూ ఒక అరటిపండు తినడం వల్ల మనసు కూడా రిలాక్స్‌గా ఉంటుంది. దీనివల్ల అనేక సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. అరటిపండులో ఉండే డైటరీ ఫైబర్ రక్తపోటును నియంత్రించడంలో సహాయపడటమే కాకుండా కొలెస్ట్రాల్‌ను సమతుల్యం చేస్తుంది. ఇది మీ గుండె ఆరోగ్యానికి బూస్టర్‌గా కూడా పనిచేస్తుంది.



# దర్యాప్తు నాణ్యత, రికార్డుల నిర్వహణ, చట్టాలపై పూర్తి అవగాహనతో విధులు నిర్వహించాలి






**మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్**

**మన దునియా,మహబూబాబాద్: ఆగస్టు 03**

పోలీస్ స్టేషన్ సిబ్బందికి వారంరోజుల ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్‌పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది, ముఖ్యంగా స్టేషన్ రైటర్ల వృత్తి నైపుణ్యాలను మరింత మెరుగుపరచడం, దర్యాప్తు ప్రమాణాలను పెంపొందించడం, రికార్డుల నిర్వహణలో నైపుణ్యం సాధించడం, చట్టాలపై సమగ్ర అవగాహన కల్పించడం, ప్రజలకు మరింత నాణ్యమైన పోలీసు సేవలు అందించడమే లక్ష్యంగా వారంరోజుల ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రారంభించారు. ఈ ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని 2018, 2020, 2024 బ్యాచ్‌లకు చెందిన పోలీసు సిబ్బందికి నిర్వహిస్తున్నారు. అనుభవజ్ఞులైన పోలీసు అధికారుల ఆధ్వర్యంలో ఈ శిక్షణ కొనసాగనుంది. ఒక డీఎస్పీ, ఇద్దరు సీఐలు, ఇద్దరు ఎస్ఐలు పర్యవేక్షణలో, ఇద్దరు ఏఎస్ఐలు, ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్లు ట్రైనర్లుగా వ్యవహరిస్తూ పోలీసు స్టేషన్ విధులు, దర్యాప్తు విధానాలు, రికార్డుల నిర్వహణ, చట్టాల అమలు, ఎఫ్ఐఆర్ నమోదు, కేసు డాక్యుమెంటేషన్, కోర్టు సంబంధిత ప్రక్రియలు, ప్రాక్టికల్ అంశాలపై సమగ్ర శిక్షణ అందించనున్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పోలీసు శాఖపై ప్రజల విశ్వాసం మరింత పెరగాలంటే ప్రతి కేసు చట్టబద్ధంగా, పారదర్శకంగా, నాణ్యతతో దర్యాప్తు జరగాలని అన్నారు. ప్రతి పోలీసు సిబ్బంది భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక సురక్షా సంహిత,భారతీయ సాక్ష్య అధినియమంతో పాటు ఇతర సంబంధిత చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు.పోలీస్ స్టేషన్‌లో నమోదయ్యే ప్రతి ఫిర్యాదును నిబంధనల ప్రకారం స్వీకరించి, ఎఫ్ఐఆర్ నమోదు, కేసు డైరీ నిర్వహణ, దర్యాప్తు నివేదికల తయారీ, కేసు ఫైళ్ల నిర్వహణ, సాక్ష్యాల సేకరణ, సాక్షుల వాంగ్మూలాల నమోదు, చార్జ్‌షీట్లు సిద్ధం చేయడం, కోర్టు సంబంధిత పత్రాలను సక్రమంగా రూపొందించడం వంటి అంశాలపై ఈ శిక్షణలో సమగ్ర అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.స్టేషన్ రైటర్ల బాధ్యతల గురించి ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ, పోలీస్ స్టేషన్ పరిపాలనలో వారి పాత్ర అత్యంత కీలకమని అన్నారు. జనరల్ డైరీ, ఎఫ్ఐఆర్ రిజిస్టర్లు, కేసు ఫైళ్లు, అధికారిక ఉత్తర ప్రత్యుత్తరాలు, బెయిల్ పత్రాలు, సమన్లు, వారెంట్లు, కోర్టు రికార్డులు, వివిధ రిజిస్టర్ల నిర్వహణ వంటి అన్ని అధికారిక పత్రాలను చట్టబద్ధంగా, ఖచ్చితత్వంతో నిర్వహించాల్సిన బాధ్యత స్టేషన్ రైటర్లపై ఉంటుందని తెలిపారు.రికార్డుల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి పత్రాన్ని నిర్దేశిత సమయంలో సిద్ధం చేయాలని, చట్టాల్లో వస్తున్న మార్పులపై ఎప్పటికప్పుడు అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, ఫిర్యాదులను వెంటనే నమోదు చేసి సంబంధిత అధికారులకు అందజేయాలని, పారదర్శకత, జవాబుదారీతనం, క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని అన్నారు.ప్రతి పోలీసు సిబ్బంది తమ విధులను కేవలం బాధ్యతగా కాకుండా ప్రజాసేవగా భావించాలని, శిక్షణలో నేర్చుకున్న అంశాలను ప్రతిరోజు విధుల్లో అమలు చేయాలని ఎస్పీ సూచించారు. ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన, సమర్థవంతమైన, నాణ్యమైన పోలీసు సేవలు అందించడమే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ ప్రత్యేక శిక్షణ ద్వారా పోలీసు సిబ్బందిలో వృత్తి నైపుణ్యాలు, దర్యాప్తు సామర్థ్యం, రికార్డుల నిర్వహణలో నాణ్యత మరింత మెరుగుపడి, ప్రజలకు అందించే సేవల ప్రమాణాలు పెరుగుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నేర్చుకున్న అంశాలను రోజువారీ విధుల్లో అమలు చేస్తూ ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించేలా పనిచేయాలని సూచించారు.

# వరుస ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్పడిన ఇద్దరు నిందితులను పట్టుకున్న వరంగల్ సిసిఎస్ మరియు కే యు సి పోలీసులు.





**మొత్తం 28 మోటార్ సైకిళ్ల స్వాధీనం, విలువ రూ. 25 లక్షలు**

**మన దునియా,వరంగల్: ఆగస్టు 03**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇటీవల వరుసగా చోటుచేసుకుంటున్న ద్విచక్ర వాహనాల చోరీలపై సంబంధిత పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదుకాగా, బైక్ చోరీలు చైన్ స్నాచింగ్ కేసులకు కూడా దారి తీస్తుండటంతో సెంట్రల్ జోన్ డీసీపీ కవిత ఆధ్వర్యంలో స్పెషల్ టీమ్‌లను నియమించాము. సాంకేతిక పరిజ్ఞానం సహకారంతో ప్రత్యేక దృష్టి సారించి నేర విచారణ చేయడం జరిగింది. గత కొద్ది కాలంగా జరిగిన నేరాలను విశ్లేషణ చేయగా, ఈ రోజు ఉదయం ఇద్దరు అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారణ చేయగా బైక్ చోరీలకు సంబంధించి కీలక వివరాలు వెలుగులోకి వచ్చాయి. 1) దొంతుల ప్రశాంత్ కుమార్ (20), నివాసం: పి.కె. రాజయ్య కాలనీ, ఇందిరమ్మ కాలనీ, ఎన్‌టీపీసీ, మంచిర్యాల మరియు 2) దుర్గం సాయి కార్తీక్ (21), నివాసం: వేలాల గ్రామం, జైపూర్ మండలం, మంచిర్యాల జిల్లా. వీరు సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో తెలంగాణలోని పలు జిల్లాల్లో ద్విచక్ర వాహనాలను లక్ష్యంగా చేసుకుని చోరీలకు పాల్పడినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది.వాహన తనిఖీల సందర్భంగా నిందితులు ప్రయాణిస్తున్న అనుమానాస్పద పల్సర్ మోటార్ సైకిల్ చీశీ.చూా 36చూ 4700 గల దానిని పోలీస్ టీమ్ స్వాధీనం చేసుకుని విచారించగా, వివిధ ప్రాంతాల్లో దాచిపెట్టిన వాహనాల గురించి సమాచారం అందించారు. వారి చూపిన మేరకు ఖఖజ్రూా మునిపల్లి గ్రామ శివారు మరియు ఎలుకతుర్తి సమీపంలోని ప్రాంతాల నుండి మొత్తం 28 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నాము.స్వాధీనం చేసుకున్న వాహనాల్లో హోండా షైన్, హీరో స్ప్లెండర్ ప్లస్, హీరో గ్లామర్, హెచ్‌ఎఫ్ డీలక్స్, బజాజ్ పల్సర్, హోండా హార్నెట్ తదితర మోడళ్లకు చెందిన ద్విచక్ర వాహనాలు ఉన్నాయి. అవి వరంగల్ కమిషనరేట్‌లో - 8, కరీంనగర్ కమిషనరేట్‌లో - 9, రామగుండం కమిషనరేట్ (పెద్దపల్లి)లో - 3, సిద్దిపేట కమిషనరేట్‌లో - 2, హైదరాబాద్ కమిషనరేట్‌లో - 3, రాచకొండ కమిషనరేట్‌లో - 1 మరియు భూపాలపల్లి జిల్లాలో - 2, మొత్తం 28 మోటార్ సైకిళ్ల దొంగతనాలు చేసినారు. వీటికి సంబంధించిన కేసులను ఆయా పోలీస్ స్టేషన్లతో అనుసంధానం చేస్తూ తదుపరి దర్యాప్తు కొనసాగుతోంది.నిందితులపై గతంలో కూడా పలు పోలీస్ స్టేషన్లలో ఆస్తి నేరాలకు సంబంధించిన కేసులు నమోదు అయ్యాయి. స్వాధీనం చేసుకున్న వాహనాల అసలు యజమానులను గుర్తించి, చట్టపరమైన ప్రక్రియ అనంతరం అప్పగించేందుకు చర్యలు చేపడుతున్నాము.ప్రజలు తమ వాహనాలను భద్రంగా పార్కింగ్ చేసి, స్టీరింగ్/వీల్ లాక్స్ వంటి అదనపు భద్రతా చర్యలు తీసుకోవాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు కనిపించినట్లయితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్-100కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.పై వరుస వాహనాల చోరీలకు పాల్పడిన ఇద్దరు నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన ఇన్‌స్పెక్టర్లు రాఘవేందర్,హరికృష్ణ, రామకృష్ణ గార్లను,ఇన్‌స్పెక్టర్ రవి కుమార్, శ్రీనివాసరాజు, హెడ్ కానిస్టేబుళ్లు నసీమ్ అహ్మద్, రవిప్రసాద్, జంపయ్య, కానిస్టేబుళ్లు విశ్వేశ్వర్, వంశీ, వినోద్‌లను, సల్మాన్ పాషా మరియు కానిస్టేబుల్ నగేష్, క్రైమ్ కానిస్టేబుళ్లను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ఈ మీడియా సమావేశంలో హనుమకొండ,సి సి ఎస్ ఏసీపీలు నర్సింహారావు, సదయ్య పాల్గొన్నారు.

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

# సినిమా రంగంలో 25 ఏళ్లు.. కృతజ్ఞతలు తెలిపిన గోపీచంద్



**ఈ ప్రయాణంలో అండగా నిలిచిన అందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ పోస్ట్**

**తండ్రి, నిర్మాతలు, దర్శకులు, మీడియా, అభిమానులకు ప్రత్యేక ధన్యవాదాలు**

**భవిష్యత్తులో రానున్న 'భరతవర్ష', 'సింగా' ప్రాజెక్టుల ప్రస్తావన**

యాక్షన్ హీరో గోపీచంద్ చిత్ర పరిశ్రమలో 25 ఏళ్ల మైలురాయిని పూర్తి చేసుకున్నారు. ఈ సుదీర్ఘ ప్రయాణాన్ని పురస్కరించుకుని ఆయన సామాజిక మాధ్యమాల వేదికగా ఒక భావోద్వేగపూరిత లేఖను పంచుకున్నారు. తన తండ్రి ఆశీస్సులతో ప్రారంభమైన ఈ ప్రస్థానంలో తనకు వెన్నుదన్నుగా నిలిచిన ప్రతి ఒక్కరికీ ఆయన పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు."నాన్నగారి ఆశీస్సులతో మొదలైన నా సినీ ప్రయాణానికి 25 ఏళ్లు" అంటూ గోపీచంద్ తన లేఖను ప్రారంభించారు. ఈ పాతికేళ్ల ప్రయాణంలో తనకు అవకాశాలిచ్చిన నిర్మాతలు, దర్శకులు, రచయితలు, సహ నటీనటులు మరియు సాంకేతిక నిపుణులకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. కెరీర్ ఆరంభం నుంచి నేటి వరకు తనకు అండగా నిలిచిన అభిమానులకు, మీడియా మిత్రులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. తెలుగు ప్రేక్షకులతో పాటు ఇతర భాషల ప్రేక్షకులు, ప్రతి హీరో అభిమానులు తనపై చూపిన ఆదరణను ఆయన ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. గడిచిన 25 ఏళ్లలో ఎన్నో విషయాలు నేర్చుకున్నానని, ఈ ప్రయాణం తనకు ఎన్నో మధుర జ్ఞాపకాలను మిగిల్చిందని పేర్కొన్నారు. భవిష్యత్తులో ప్రేక్షకులను మెప్పించేలా, వారు గర్వపడేలా చేసే వైవిధ్యమైన కథలు, పాత్రలతో మరిన్ని మంచి సినిమాలు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. త్వరలో 'భరతవర్ష', 'సింగా' చిత్రాలతో పాటు మరిన్ని ఆసక్తికరమైన ప్రాజెక్టులతో థియేటర్లలో ప్రేక్షకులను కలుస్తానని పేర్కొంటూ తన లేఖను ముగించారు.

# 20 గంటలు నాన్-స్టాప్ షూటింగ్... కీర్తి సురేశ్ హార్డ్ వర్క్

జాతీయ అవార్డు గ్రహీత, ప్రముఖ నటి కీర్తి సురేశ్ తన పని పట్ల ఎంత అంకితభావంతో ఉంటారో మరోసారి నిరూపించారు. తన తీరిక లేని పని షెడ్యూల్ గురించి ఆమె ఇన్స్టాగ్రామ్ వేదికగా అభిమానులతో పంచుకున్నారు. వరుసగా 20 గంటల పాటు షూటింగ్‌లో పాల్గొన్నానని, మొత్తం 41 గంటలుగా నిద్ర లేకుండా ఉన్నానని వెల్లడించి అందరినీ ఆశ్చర్యపరిచారు. అయినప్పటికీ, ఇంత బిజీగా ఉండటాన్ని తాను ఒక అదృష్టంగా భావిస్తున్నానని చెప్పడం ఆమె వృత్తిపట్ల ఉన్న నిబద్ధతను తెలియజేస్తోంది.తన ఇన్స్టాగ్రామ్ స్టోరీస్‌లో కీర్తి సురేశ్ వరుస పోస్టులు పెట్టారు. ఒక వీడియో క్లిప్‌లో మాట్లాడుతూ, "దాదాపు 24 గంటల తర్వాత ఇప్పుడే నా రూమ్‌లోకి అడుగుపెట్టాను. సుమారు 20 గంటలు పనిలోనే ఉన్నాను. నిన్న ఉదయం 6 గంటలకు బయలుదేరాను, ఇప్పుడు ఉదయం 6 అవుతోంది. అసలు విషయం ఏంటంటే, మరో గంటలో నేను తర్వాతి పనికి బయలుదేరాలి. అయినా ఇవి మంచి సమస్యలే కదా, ఇదే జీవితం. దీన్ని నేను ఒక వరంగా భావిస్తాను" అని అన్నారు.మరో పోస్టులో, "నిన్న ఈ పోస్ట్ పెట్టేంత శక్తి కూడా లేదు. ఒక షూట్ నుంచి మరో షూట్‌కు పరుగులు. 41 గంటలు మెలకువగానే ఉన్నాను" అని రాసుకొచ్చారు. ఇంతటి అలసట మధ్య, కేవలం గంట మాత్రమే విరామం దొరికినా, మళ్లీ పనికి వెళ్లే ముందు ఒక మిర్రర్ సెల్ఫీ తీసుకునేంత శక్తి తనకు ఉందని చమత్కరించారు. ఆ సెల్ఫీని కూడా ఆమె పోస్ట్ చేశారు. అనంతరం మరో షూట్‌కు వెళుతున్న వీడియోను పంచుకున్నారు. ఆ వీడియోలో ఆమె "ఐ విల్ సర్వైవ్ (నేను నిలబడగలను)" అని రాసి ఉన్న టీ-షర్ట్‌ను చూపిస్తూ, "ఈ రోజు ఈ టీ-షర్ట్‌కు నిజంగా ఒక అర్థం ఉంది... అవును నేను నిలబడతాను" అని అన్నారు. ప్రస్తుతం కీర్తి సురేశ్ చేతిలో 'సత్యవాన్ సావిత్రి', 'రఫ్తార్', 'అక్క', 'రౌడీ జనార్ధన' వంటి పలు భారీ ప్రాజెక్టులు ఉన్నాయి. వీటితో పాటు 'వెంకీ-అనిల్ రావిపూడి5' చిత్రంలో కూడా నటిస్తున్నారు. ఈ వరుస సినిమాలే ఆమె బిజీ షెడ్యూల్‌కు కారణమని స్పష్టమవుతోంది.



# పూజా హెగ్డే కొత్త టాలెంట్.. 'లా లా ల్యాండ్' ట్యూన్‌తో అదరగొట్టిన బుట్టబొమ్మ!

స్టార్ హీరోయిన్, బుట్టబొమ్మ పూజా హెగ్డే సోషల్ మీడియాలో మరోసారి తన అభిమానులను ఆకట్టుకున్నారు. తనలో దాగివున్న సంగీత ప్రతిభను బయటపెడుతూ, ప్రముఖ హాలీవుడ్ చిత్రం 'లా లా ల్యాండ్'లోని థీమ్ సాంగ్‌ను కీబోర్డ్‌పై ప్లే చేస్తున్న వీడియోను సోమవారం తన ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకున్నారు. ఈ వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది."గత కొన్ని రోజులుగా ఈ ట్యూన్ నన్ను వెంటాడుతోంది. దీన్ని ఎలా ప్లే చేయాలో కచ్చితంగా నేర్చుకోవాలనుకున్నాను. ఇక ఇప్పుడు ర్యాన్ గోస్లింగ్ మ్యాజికల్‌గా ప్రత్యక్షమవ్వడమే తరువాయి" అంటూ ఆమె సరదాగా క్యాప్షన్ జోడించారు. ఈ పోస్ట్‌తో పూజాలోని కొత్త కోణాన్ని చూసి అభిమానులు ముగ్ధులవుతున్నారు.ఇదిలా ఉండగా, ఇటీవలే పూజా హెగ్డే తన హెయిర్‌స్టైల్‌ను పూర్తిగా మార్చేసి అభిమానులను ఆశ్చర్యపరిచారు. పొడవాటి జుట్టుకు వీడ్కోలు పలికి, షార్ట్ హెయిర్‌తో సరికొత్త లుక్‌లోకి మారారు. "ఇకపై నేను షార్ట్ హెయిర్ అమ్మాయిని" అంటూ తన కొత్త హెయిర్‌స్టైల్ వీడియోను పంచుకోగా, నెటిజన్ల నుంచి విశేష స్పందన లభించింది. "షార్ట్ హెయిర్ అయినా, లాంగ్ హెయిర్ అయినా నువ్వు ఎప్పుడూ అందంగానే ఉంటావు" "చాలా అందమైన లుక్" అంటూ ఫ్యాన్స్ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు.సోషల్ మీడియాలో ఎప్పుడూ చురుకుగా ఉండే పూజా, అంతకుముందు తన వర్కౌట్ సెషన్‌కు సంబంధించిన వీడియోను కూడా పంచుకున్నారు. ట్రెడ్‌మిల్‌పై వెనక్కి నడుస్తూ స్టైల్‌గా వర్కౌట్ చేస్తున్న వీడియో అభిమానులను ఆకట్టుకుంది. ఆరెంజ్ కలర్ క్రాప్ టాప్, మ్యాచింగ్ షార్ట్స్‌లో ఆమె ఫిట్‌నెస్ స్ఫూర్తిని చాటారు.ఇక సినిమాల విషయానికొస్తే, పూజా హెగ్డే చివరిగా 'జన నాయగన్' చిత్రంలో కనిపించారు. ప్రస్తుతం ఆమె వరుణ్ ధావన్, మృణాల్ ఠాకూర్ ప్రధాన పాత్రలలో డేవిడ్ ధావన్ దర్శకత్వంలో వస్తున్న రొమాంటిక్ కామెడీ 'హై జవానీ తో ఇష్క్ హోనా హై'లో కథానాయికగా నటిస్తున్నారు. తన వ్యక్తిగత, వృత్తిపరమైన అప్‌డేట్స్‌తో పూజా నిరంతరం అభిమానులకు టచ్‌లో ఉంటున్నారు.





# నా శరీరాన్ని యంత్రంలా చూశాను: గాయంపై స్పందించిన రష్మిక

ప్రముఖ నటి రష్మిక మందన్న ఇటీవల తాను షూటింగ్ లో గాయపడడంపై సోషల్ మీడియా వేదికగా స్పందించారు. తాను నటిస్తున్న 'మైసా' సినిమాలోని ఓ డ్యాన్స్ సన్నివేశం చిత్రీకరిస్తుండగా ఈ ప్రమాదం జరిగిందని, ప్రస్తుతం తాను కోలుకుంటున్నానని తెలిపారు. తన గాయం గురించి, విశ్రాంతి గురించి వివరిస్తూ సోమవారం ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక సుదీర్ఘమైన పోస్ట్ పెట్టారు."గాయాలు చాలా బాధిస్తాయి. ఈ విషయం ఎవరికీ తెలియకూడదని నేను నిజంగా ఆశించాను. కానీ, ఇప్పుడు అందరికీ తెలిసింది. ఇన్ని రోజులు కనిపించనందుకు క్షమించండి. నేను మళ్ళీ వచ్చేశాను. ఇది జరిగి కొంతకాలం అయింది. వరుసగా ఇది నాకు మూడో గాయం. నా శరీరాన్ని యంత్రంలా కాకుండా, మనిషి శరీరంలా చూడటం నేను కచ్చితంగా నేర్చుకోవాలి" అని రష్మిక తన పోస్ట్‌లో పేర్కొన్నారు.తన గాయం తీవ్రతను వివరిస్తూ, "ఈ గాయం గురించి ఎలా చెప్పాలంటే.. మన తుంటికి, కాలికి మధ్య నాలుగు టెండన్లు ఉంటాయి. వాటిలో నా కుడి వైపు ఉన్న ఒక టెండన్ తెగిపోయింది. అది మళ్లీ అతుక్కుంటేనే నేను కాలు పైకి ఎత్తగలను. 'మైసా' సినిమాలోని డ్యాన్స్ షూట్‌లో ఇది జరిగింది. నేను ఇప్పటివరకు చేసిన చిత్రాల్లో ఇదే అత్యంత అగ్రెసివ్ ఫిల్మ్ అని చెప్పొచ్చు. కానీ కంగారు పడకండి. నొప్పి ఉన్నా భరించలేనిది ఏమీ కాదు" అని ఆమె వివరించారు.ఈ గాయాన్ని దేవుడు తనకు బలవంతంగా ఇచ్చిన సెలవుగా భావిస్తున్నానని రష్మిక పేర్కొన్నారు. "నాకు నేనైతే ఎప్పుడూ బ్రేక్ తీసుకోను కాబట్టి, దేవుడే ఈ రూపంలో నాకు విశ్రాంతి ఇచ్చాడనిపిస్తోంది. నాకు తగిలిన ఈ గాయాలన్నీ యాదృచ్ఛికంగా జరిగినవే. ఇది బలవంతపు సెలవు అయినా, నేనేమీ బాధపడటం లేదు. ఈ సమయంలో చాలా పజిల్స్ పూర్తి చేస్తున్నా. వాటిలో నేను ఇంత బాగా ఆడతానని నాకు తెలియదు" అని ఆమె తెలిపారు.వర్కవుట్లు చేయలేకపోవడంపై తన ఆందోళనను కూడా పంచుకున్నారు. "నేను వర్కవుట్లు, రన్నింగ్ బాగా చేయడం వల్లే ఫిట్‌గా ఉంటాను. ఇప్పుడు కొంతకాలం వాటికి దూరంగా ఉండాలి. వర్కవుట్ చేయలేకపోతే నేను తినడం మొదలుపెడతాను. స్వీట్స్ ఎక్కువగా తింటాను. దానివల్ల బరువు పెరిగే అవకాశం ఉంది. ప్రస్తుతానికి ఇదే నా అప్‌డేట్. త్వరలోనే మళ్లీ మిమ్మల్ని కలుస్తాను. ఎవరూ కంగారు పడకండి" అంటూ తన అభిమానులకు భరోసా ఇచ్చారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST - 506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST- 506349.TELANGANA STATE,TITEL-code : RNI NUMBER ; TELTEL-2023/85680, Cell No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com